ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఓ ఊరికథ-మేడారం

కథా నిలయం

Entered
Krishna

జులై 17, 2005

ఫ్యాబ్రిక్ పెయింటింగ్

వానొచ్చె...వానొచ్చె

గొడుగు - కోటు - టోపి

రెడీ..రెడీ...

హ్యాపీ బర్త్‌డే

17.7.2005 నుంచి 23.7.2005 వరకు

వి. లావణ్య
4సం॥, 17.7.2001
వరలక్ష్మి-బ్రహ్మయ్య
కాజ-గుంటూరు

ఎం. సాయి సంతోష్
జులై-17
అరుణ-రవీందర్
ఎల్లారెడ్డి-నిజామాబాద్

జి. జ్ఞానప్రకాశ్
2సం॥, 17.7.2003
నారాయణ
మక్తల్

హిమ సిద్ధార్థ
1సం॥, 17.7.2004
సమత-నాగేశ్వరరావు
మఠంబజార్-ప్రకాశం

బి. రాగసుధ
6సం॥, 18.7.1999
రమణి-రఘు
గౌలిస్ట్రీట్-కర్నూలు



బి. హృదయ్
1సం॥, 18.7.2004
సురేష్‌బాబు
అనంతపురం

ఎం. అవినాష్(చంటి)
జులై-19
నాగు-అమర్ కుమార్
వంశధారకాలని-శ్రీకాకుళం

వి.ఎస్.బి.వరప్రకాష్
10సం॥, 20.7.1995
యశోదారాజ్-నాగరాజ్
మంగళగిరి-గుంటూరు

పి. దీపక్
2సం॥, 20.7.2003
శ్రీచైతన్య-శ్రీనివాస్
భీమవరం-నల్లగొండ

వి. హర్షవర్ధన్
1సం॥, 18.7.2004
స్వాతి
కరుణ-రామమెహన్
ఉప్పులూరు-కృష్ణా



ఎం.అనూష
5సం॥, 19.7.2000
భాగ్య-పద్మారావు
డాకూరు-మెదక్

వి. నవీన్
3సం॥, 20.7.2002
మాధవి-రాముడు
కర్నూలు



కె. ప్రణీత్‌రెడ్డి
1సం॥, 22.7.2004
భాగ్యలక్ష్మి-సుబ్బారెడ్డి
సిద్దినామునిపల్లె-
ప్రకాశం

సాయి చరణ్‌రెడ్డి
1సం॥, జులై-2004
శ్రీదేవి-వీరారెడ్డి
పెద్దరవీడు-ప్రకాశం

సిహెచ్. సాయి
విక్రాంత్-చాందిని
9సం॥, 22.7.1996
కళావతి-సత్యనారాయణ
మధిర-ఖమ్మం

మరికొన్ని ఫొటోలు మూడవ కవర్ పేజీలో

ఈ వారం అతిథి

సాంస్కృతిక మూలాలే కదిలిపోతున్నాయి



మన అతిథి గురించి...

పేరు	-	వకులాభరణం రామకృష్ణ
పుట్టిన ఊరు	-	పాకాల, ప్రకాశం జిల్లా
తేది	-	1938, మే 15
విద్య	-	ఎం.ఎ.,ఎం ఫిల్
వృత్తి	-	హిస్టరీ ప్రొఫెసర్ నల్సార్‌లా యూనివర్సిటీ
నచ్చిన వ్యక్తి	-	సర్వేపల్లి గోపాల్
నచ్చని అంశం	-	కపటత్వం, రాజకీయాలు మాకుపట్టవు, వాటితో మాకు పనిలేదు అనే మనుషులు.
హాబీ	-	చదవడం

ఇటీవల కొద్ది సంవత్సరాలుగా నా మనసులో మెదుల్తూ నన్ను వేధిస్తున్న కొన్ని విషయాలు మీతో పంచుకోవాలనుంది. మొన్నీమధ్య ముంబాయిలో చోటుచేసుకున్న సంఘటన నన్ను తీవ్రంగా కలవరపరిచింది. నిస్సహాయురాలైన యువతిపై ఠాణాలోనే అత్యాచారం చేశాడో పోలీసు అధికారి. ఈ మధ్య కాలంలో అత్యాచారాలు శృతిమించుతున్నాయి. అవినీతి తామరతంపరగా సమాజాన్ని కప్పేస్తోంది. రాజకీయ నాయకులతోపాటు, ఉన్నతస్థాయిలో ఉన్న ప్రభుత్వోద్యోగులు అధిక సంఖ్యలో అవినీతికి పాల్పడుతున్నారనేది బహిరంగ రహస్యం. ఇక న్యాయవ్యవస్థను చూడండి. సామాన్యుడికి సరైన న్యాయం అందడం గగనమైపోతోంది.

"ధనం మూలం ఇదం జగత్" అనే నానుడికి అద్దం పడుతోంది. నేటి సమాజం. ధనార్జనే జీవిత లక్ష్యమై పోయింది. నీతినియమాల గూర్చి తర్కం నిష్ప్రయోజనం. ఇలాంటి వైఖరి వల్లే మనవవిలువలన్నీ ధ్వంసమౌతున్నాయి. ఈ పరిస్థితికి మినహాయింపులున్నా... అవి పేలవంగానూ, బలహీనంగానూ ఉంటున్నాయి. మన సంస్కృతీ వారసత్వాలలోని నిత్యవ్యవహారిక విలువలకు తోడుగా ఉన్న సార్వజనీన, సర్వకాలీన విలువలు మసకబారుతున్నాయి. సహనశీలత, నిజాయితీ, ప్రేమ, కారుణ్యం, గౌరవమర్యాదలు రోజురోజుకూ లుప్తవుతున్నాయి. ఇలా సంస్కృతి మూలాలే కదిలిపోతున్నప్పుడు...జాతి భవిష్యత్తు మాటేమిటి? దీనికంతటికీ కారణం కుటుంబ వ్యవస్థ బీటలువారడమేనా? విలువలను ప్రోదిచేయగల విద్యావిధానాలను రూపొందించుకోవడంలో మనం విఫలమయ్యామా? ఆలోచించండి. జాతి జీవనాడుల్ని స్పందింపజేసే జానపద సాహిత్యం తన కళాసంపదనెలా కోల్పోయింది? విష సంస్కృతిని విరజిమ్ముతున్న ఎలక్ట్రానిక్ మీడియాకు మనం తలుపులు బార్లా తెరిచినందుకా? ఆర్థిక సంస్కరణల విజృంభణలో విలువల పతనం మరీ వేగవంతమవుతోందా? ఒక్కసారి నిలబడి తాపీగా ఆలోచించండి. ఇంతటి నిరాశాపూరిత, సంక్షోభ సమయంలో... వివేకాన్ని, విచక్షణను, మనవతా విలువల్ని కాపాడుకోవాలని తపన పడేవాళ్లెందరో?! వారిని ఉత్తేజపరిచి కార్యోన్ముఖుల్ని చేసే భావజాలం వైపు మనం దృష్టి సారించాలి. ప్రయత్నాలను ఆరంభించాలి.

ఈ సంచికలో...

టపా ... 2
మనసా తెలుసా ... 3
సలహాలు ... 5
నేర్చుకుందాం..రా! ... 7
సీరియల 8
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

ఇంకా...


క్యాంపస్ ఛాట్ 10

అతనికి అవార్డు ఆమెకు....
కథ ... 18


ఇంటి సంగతులు... 6
రంగు లైట్లతో మానసిక వత్తిడి మాయం ?

కళ్లకు కాంతి విటమిన్ 'ఎ'
ఆరోగ్యం... 17

పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
టర్నింగ్ పాయింట్ ... 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

టపా



కవర్ స్టోరీ

భార్యామణులు అణిగిమణిగి ఉన్నన్ని రోజులూ హింసలు తప్పవేమో. భార్యాభర్తలు బండికి రెండు ఎద్దుల్లాంటి వారు. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అనే తారతమ్యాలు రానేకూడదు. కానీ మన సమాజంలో భరించేది భార్య, హింసించేది భర్త అనే పద్ధతి నాటుకుపోయింది. దీనికి కారణం మగవాడు సంపాదించడం. పెత్తనమంతా అతని గుప్పిటలో ఉండడమే. దీనికి పంచాయతీలు, కోర్టులు, పోలీసు స్టేషన్ల ద్వారా ఎలాంటి మార్పురాదు. ఒకవేళ వచ్చినా తాత్కాలికమే. దీనికి మూలం ఎక్కడ అనేది ఆ బాధితులే వెలికి తీసి, ఒడుపుగా వారి సంసారాన్ని మలచుకోవాలి. అందుకే ఓ ఇంతీ... బీరతీగలా ఉండక తులసిమొక్కలాగా ఎదుగు. నీకు నీవే సాటి అని నిరూపించుకో. సేవచేయి గుర్తింపు పొందు. ఆత్మవిశ్వాసంతో తలెత్తి ముందడుగు వేసిన రోజున ఈ గృహహింసలు పటాపంచలవుతాయి.

పెందోట సుప్రియ,
పెద్ద శంకరం పేట, మెదక్.

కథ బాగుంది

“గ్రామాన్ని ఉద్ధరించి, పదిమందికి ఉపకరించు” అనే తల్లిమాటలను శిరసావహించే అరవిందులు కావాలి సుమా! ప్రతి ఒక్కరూ. ట్యూషన్లు చెప్తూ తనను తాను పోషించుకుంటూ, విద్యాసౌధాన్ని నిర్మించుకున్న చందన లాంటి వాళ్లు నేటి యువతకు ఆదర్శంగా ఉంటారు. అలాంటి స్ఫూర్తినిచ్చే “కృషితో నాస్తి దుర్భిక్షం “కథ బాగుంది. నేటి యువత “కృషితో నాస్తి దుర్భిక్షమ్” అన్న సామెతను పాటించాలి.

-పెందోట వెంకటేశ్వర్లు
బద్దిపడగ, మెదక్

హింసిస్తే

భార్యను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్న భర్తలకు బందిఖానా...! గురించి తెలుసుకున్నాం. కొందరు భర్తలు ఏ కారణం లేకపోయినా భార్యల్ని హింసిస్తూ, పైశాచికానందాన్ని పొందుతారు. ఇలాంటి శాడిస్టులపట్ల చట్టం కఠినంగా వ్యవహరించాలి.

బి. రాజేశ్వర్,
అదిలాబాద్

రియల్‌స్టోరీ

“అంబులెన్స్ డ్రైవర్” కథ చదివి చాలా ఆనందించాం. ఎంతో మార్గదర్శనీయమైన స్త్రీ సమాజములో ఉన్నారని నిరూపించారు. ఇందుకు మా ధన్యవాదాలు.

-ముల్లా ఇస్మాయిల్
కొడుమూరు, కర్నూల్ జిల్లా

ఇంతి సంగతులు

“బోడిగుండు-బొప్పిరాయిగుండు” చాలా నవ్వు తెప్పించింది. నేను ప్రతివారం ప్రజాశక్తి అనుబంధాన్ని తప్పక చదువుతాను. దీనిలోని రచనలు సరదాగా, సందేశాత్మకంగా ఉంటున్నాయి. అభినందనలు.

-పి. అపూర్వ, హన్మకొండ

హాయిగా నవ్వుకునేలా ఉంది

“ఇంతి సంగతులు” శీర్షికలో ప్రచురితమైన “బోడిగుండు-బొప్పిరాయిగుండు” చదువుతుంటే ఒక “స్వీట్ హోం” లో ఉన్నట్లు అనుభూతి కలిగింది. నేటి కుటుంబాలలో గృహిణి వంటా వార్పు, పిల్లల చదువులు, ఉద్యోగాలే కాకుండా నిత్య అవసరాలను గురించిన అవగాహన కలిగి ఉండాలని మీనా పాత్ర ద్వారా నిరూపించారు. అందరూ హాయిగా నవ్వుకునేలా ఉంది. చదివినంతసేపూ మంచి కథ చదువుతున్నామనే అభిప్రాయం కలిగింది. ఇలాంటి రచనలు ఇంకా ఎన్నో ప్రచురిస్తారని ఆశిస్తున్నాము.

అనిత, రమణ, కేశవ

మనసా... తెలుసా?

జోరు జోరుగా కుర్రకారు

హిప్నో కమలాకర్

ఎడాలసెన్స్ ఒక పరిణామదశ. బాల్యపు సంరక్షణా స్థితిని, కుబుసం విడిచినట్లు విడిచిపెట్టి, స్వతంత్రతతో, నవీన బాధ్యతను స్వీకరించడానికి వీలయ్యే ఒక చక్కని అస్తిత్వాన్ని పొందే దశ. ఈ దశలో ఎదుకయ్యే పరిణామక్రమాన్ని అర్థం చేసుకోవడమే కాదు, నిర్వర్తించడమూ సంక్లిష్టమైందే?

ఎడాలసెన్స్ అనే అద్భుతమైన యవ్వనత్పూర్వ దశకు పాఠకులకు స్వాగతం, సుస్వాగతం. ఈ దశ అద్భుతమైనదే కాదు, ఆసక్తికరమైనది, ఎన్నో విజ్ఞానదాయక విషయాలను వెల్లడి చేసేది కూడా. టీనేజర్స్‌తో అంటే ఈడొచ్చిన పిల్లలతో సంబంధాన్ని కల్గివున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,సమాజానికి అవసరమయ్యే సమాచారాన్నందించే పరిశోధనాత్మక కాలవ్యవధి అనడంలో అతిశయోక్తి లేదు. ఎడాలసెన్స్ ఒక పరిణామ దశ. బాల్యపు సంరక్షణాస్థితిని, కుబుసం విడిచినట్లు విడిచిపెట్టి, స్వతంత్రతతో, నవీన బాధ్యతను స్వీకరించడానికి వీలయ్యే ఒక చక్కని అస్తిత్వాన్ని పొందే దశ. ఈ దశలో ఎదురయ్యే పరిణామక్రమాన్ని అర్థం చేసుకోవడమే కాదు. నిర్వర్తించడం కూడా సంక్లిష్టమైందే.

జీవిత దశలు: పుట్టుక నుండి, వృద్ధాప్యం వరకూ సాగే మానవ జీవితకాలాన్ని నాల్గురకాలుగా విభజించవచ్చు. 1. శైశవ దశ 2. బాల్యం 3. యవ్వనత్పూర్వదశ (అడాలసెన్స్) 4.వయోజన దశ. ఒక్కొక్క దశను మరిన్ని తరగతులుగా మనస్తత్వవేత్తలు విభజించారు. ఉదాహరణకు బాల్య దశను 1. తప్పటడుగులు వేసేదశ 2. స్కూలుకు ముందు దశ 3. పాఠశాల దశ అని విడదీసారు శాస్త్రవేత్తలు. ఆ విధంగా వయోజన జీవితాన్నీ 1. యవ్వన దశ 2.వయోజన దశ 3. నడి వయసుదశ 4. వృద్ధాప్య దశగా విభజించారు. ఇవన్నీ మానవ జీవితంలో పరిణామ దశలు. ఒక్కొక్క దశలో మనిషి ప్రవర్తనా పరమైన అనేక సవాళ్ళు ఎదుర్కొంటాడు. నూతన కార్యనిర్వాహక చర్యలను చేపడతాడు. కొత్తకొత్త విధానాలు అలవడతాయి. ఈ దశలలో అనేక అభివృద్ధి చర్యలు ఏర్పడతాయి. తదుపరి దశను సమర్థవంతంగా ఎదుర్కోటానికి మనిషిని సంసిద్ధం చేస్తాయి. పరిణామ దశల ప్రారంభపు రోజుల్లో మనిషి జీవితంలో శారీరక మానసిక మార్పులు వేగంగా జరుగుతాయి. కాగా వయోజన దశకు చేరుకున్న తరువాత శారీరకంగా పెద్దగా మార్పులు చోటు చేసుకోవు కానీ, అస్థానే మానసికంగా ఎన్నో మార్పులు, చేర్పులు జరుగుతాయి. మనిషి ఎప్పటికప్పుడు అనుభవాలను ఎదుర్కొంటూ ఎప్పుడూ పరిపక్వతను పొందుతూనే వుంటాడు. ఇలా పరిపక్వత చెందుతూ వుండడం అంత్యకాలం దాకా సాగుతూనే వుంటుంది.

టీనేజ్ దశలు: మనిషిలో ఏర్పడే అభివృద్ధి లక్షణాలను దృష్టిలో పెట్టుకుని చూస్తే, "ఎడాలసెన్స్" పరిణామదశ నిడివే ఎక్కువని శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు. ఈ దశ దాదాపుగా 10సం॥ల పాటూ వుంటుంది. సాధారణంగా ఇది 11,12 సం॥ల మధ్య మొదలై 18 నుంచి 21 సం॥ల దాకా వుంటుంది. ఇతర పరిణామ దశలకు మల్లె ఎడాలసెన్సునూ ఈ క్రింది విధంగా విభజించారు. 1. పూర్వదశ (11-14 సం॥ల వయసు) 2. మధ్యదశ (15-18 సం॥ వయసు) 3.చివరిదశ (19-21 సం॥ల వయసు) ఈ దశలు మూడు దేనికదే విశిష్ట అంశాలను కల్గి ఉంటాయి. నిరుపమాన విషయాలు, గతిశీలక సమస్యలు, ప్రముఖమైన చర్యలను కల్గి వుంటాయి. ఉదాహరణకు, మొదటి దశలో మీసాలు రావడం (ఆడవారిలో రజస్వల కావడం) రెండో దశలో జట్టు కట్టడం (ప్రేమ వ్యవహారాలు మొదలయ్యేది ఇక్కడే) చివరిదశలో కేరీర్ ప్లాన్ ఏర్పరుచుకోవడం లాంటి కీలక ఘట్టాలు చోటు చేసుకుంటాయి.

దురభిప్రాయాలు: "మమ్మల్ని అపార్థం చేసుకున్నంతగా ఈ సమాజం ఎవ్వరినీ అపార్థం చేసుకోదు అనే అభిప్రాయం టీనేజి పిల్లలందరిలోనూ ఏకాభిప్రాయంగా కనిపిస్తుంది. దీనికి తోడు మీడియా కూడా టీనేజి వయసులో వున్న పిల్లల మనోభావాలకు వక్రభాష్యాలు చెబుతుంది. టీనేజి పిల్లలు బద్ధకస్తులని, పొగరుబోతులని, మొండిఘటాలని, చంచలస్వభావం కలవారని, నేరప్రవృత్తికి దాసులయ్యే వారని ఇలా పలురకాల వ్యతిరేక భావాలు సమాజమంతటా విస్తరించి ఉన్నాయి. అమెరికాలో 'టైమ్' పత్రిక నిర్వహించిన ఒక ప్రత్యేకమైన సర్వేలో సమాజం నెగటివ్‌గా తీసుకుంటున్నది టీనేజి పిల్లల సమూహాన్నేనని తేలింది. ఈ పరిస్థితి ఈనాడు కొత్తగా పుట్టిందేంకాదు. ప్రాచీన తరాల నుండీ, టీనేజి పిల్లలంటే తక్కువ చూపే వుంది.

ఇప్పుడేమంటారు: తలలు పండి, పరిపూర్ణ వ్యక్తిత్వం కుల వ్యక్తులుగా వుంటున్న ఎవరినడిగినా, టీనేజి వయసు చాలా సరదాగా గడిపే వయసు మాత్రమేకాదు. ప్రమాదభరితమైనదీ అని సెలవిస్తారు. దుర్వ్యసనాలు అలవాటవ్వడం, హింసాప్రవృత్తి రేగడం, యాక్సిడెంట్లు చేయడం. ఆత్మహత్యలకు పాల్పడడం, లైంగిక మిథ్యాభావాలకు లోనవ్వడం, పెక్కునేరాలకు పాల్పడడం, సుఖరోగాలను తెచ్చుకోవడం మొదలగునవి ఇబ్బడి ముబ్బిడిగా ఏర్పడే దశ అని తమ పాత రోజులు నెమరేసుకుంటూ చెప్తారు. ఒకరకంగా పిల్లలు బాల్యానికి, యవ్వనానికి నడుమ నలిగిపోయే దశగా దీనిని అభివర్ణించవచ్చు. ఎదిగిపోవాలనే తొందర, బాల్యదశపు భద్రతాభావనను విడిచిపెట్టలేని స్థితి ఇవి రెండూ పిల్లలను ఎక్కువగా బాధిస్తాయి.

> **అటు సమాజం, ఇటు తల్లిదండ్రులు పిల్లలను అపార్థం చేసుకునేదే ఎక్కువగా ఉన్నప్పటికీ వీరి విషయంలో టీనేజ్ పిల్లలకు తమ జీవితాలను ఎలా గడపాలో తెలిపే విషయంలో అవగాహన చాలా అవసరం.**

టీనేజ్ పిల్లల్లో నేరప్రవృత్తి ఇటీవల కాలంలో పెరుగుతోందనటానికి అవకాశాలెక్కువే ఉన్నప్పటికీ మొత్తం టీనేజి పిల్లల సంఖ్యలో వీరిశాతం తక్కువే. సమాజం, తల్లిదండ్రులు భయపడ్తున్నంత మేరకు టీనేజ్ పిల్లల మనస్తత్వాల్లో విచలనా లక్షణాలు లేవు. డేనియల్ ఆఫర్ అనే పిల్లల మనస్తత్వ శాస్త్రవేత్త ఒక సర్వే జరిపి 75% మందికి పైగా టీనేజ్ పిల్లలు చక్కని ఆరోగ్య కరమైన సెల్ఫ్ఇమేజ్‌ను కల్గిఉన్నారని తెలుసుకున్నాడు. ఆత్మ సంయమనంలో కాని లైంగిక ప్రవర్తనలను అదుపుచేసుకోవడంలో కాని పిల్లలు విశ్వసించదగిన మనస్తత్వాన్ని కల్గివున్నారని డేనియల్ అంటాడు. అంతేకాక కుటుంబం పట్ల పాజిటివ్ వైఖరీ వీరిలో బాగానే ఉందంటున్నాడు. జీవితాన్ని ఆనందంగా గడిపే విషయంలో, దైనందిన జీవితంలో ఎదురవుతున్న మానసిక ఒత్తిళ్లను తట్టుకోవడంలో టీనేజ్ పిల్లలు తగినంత సామర్థ్యాన్ని కల్గిఉంటున్నారని ఈయన చేసిన సర్వేలో తేటతెల్లమైంది.

గైడెన్స్ అవసరం: మొత్తం మీద అటు సమాజం, ఇటు తల్లిదండ్రులు వీరిని అపార్థం చేసుకునేదే ఎక్కువగా ఉంది. అయినప్పటికీ 'ఈ వయస్సులో తమ జీవితాన్ని ఎలా గడపాలి?' అనే విషయంపై వీరికి అవగాహన కల్పించడం చాలా అవసరం. వారిలో కల్గుతున్న శారీరక, మానసిక మార్పుల వెనుక అంతరుద్దేశ్యాలను వారికి తెలియచెప్పడానికి, వారి పట్ల వ్యవహరించవలసిన తీరుతెన్నులు గురించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తగిన గైడెన్స్ ఇవ్వడం ఎంతైనా అవసరం. *

రచనలకు ఆహ్వానం

'స్నేహ'

జోక్స్, కార్టూన్లు

మీ క్లాస్‌రూమ్‌లో, పనిచేసే ఆఫీసుల్లో, మీరు పాల్గొన్న ఫంక్షన్లలో, రోజువారీ సంభాషణల్లో చోటుచేసుకున్న హాస్య సంఘటనలు, పేలిన జోక్స్ రాసి పంపండి. మీరు కార్టూన్‌లు కూడా గీయగలిగితే వాటినీ పంపండి.



వంటలూ-వంటకాలు

మీరు రకరకాల రుచుల్లో అనేక వంటల ప్రయోగాలు చేస్తుంటారు కదా! అలాంటి వంటకాల గురించి, ఫ్యాన్సీ వంటకాల గురించి రాసి పంపండి.

కథ

సమకాలీన సామాజిక కథావస్తువులతో కూడిన కథలు పంపవచ్చు. అయితే ప్రింట్‌లో ఒక పేజీకి మించరాదు. కథను ఎడిట్ చేసే, తగ్గించే అవకాశాన్ని , రచనకు చెందిన హామీని ఇవ్వాలి.



క్యాంపస్ ఛాట్

యువతీయువకులు తమ కాలేజీ కాంపస్‌లో, క్లాస్‌రూమ్‌లో, మీ మీ స్నేహాల మధ్య మీ అనుభవాలను పాఠకులతో పంచుకోండి. క్లుప్తంగా, ఒక అరఠావుకి మించకుండా రాసి పంపండి.

ఓ ఊరి కథ



మన దేశం తరతరాలుగా గ్రామీణ నేపథ్యం కలది. కొన్ని గ్రామాలకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉంది. అలాంటి గ్రామాలు గురించి అరఠావు మించని రచనలు, ఫొటోలు పంపండి. ప్రచురిస్తాం.

పంపవలసిన అడ్రస్సు:

ఎడిటర్, స్నేహ ప్రజాశక్తి(దినపత్రిక), రోడ్ నెం. 1,

అశోక్‌నగర్, హైదరాబాద్ - 500 020

స
ల
హా
లు

నేను వికలాంగుడను. నాకు 65శాతం కలిగి ఉన్నాను. వికలాంగుల కోసం ప్రభుత్వం శాఖల్లలో పోస్టులు పడినాయి. నేను అటెండర్ పోస్టుకు అప్లైచేసినాను. ఉద్యోగం రాకుండా ఉంటే నేను ఎవరిపై కోర్టులో కేసు వేయాలి. నాకు న్యాయం జరుగుతుందా? సలహా ఇవ్వగలరు.

ఆర్. తిరుపతి
గూడూరు, వరంగల్ జిల్లా.

ఉద్యోగ విషయంలో వికలాంగుల పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వ నియమాల ప్రకారం తగిన అర్హతలు కలిగి ఉంటే మిగతా వారి కంటే అధిక శ్రేణిలో ఉంటే మీకు ఇవ్వాల్సి ఉంటుంది. అలాకాని పక్షంలో ఏదైనా అన్యాయం జరిగినదని అనిపిస్తే అనగా, నిన్నుకాదని, మీకన్నా తక్కువ శ్రేణి అర్హతలున్నా వారికి కాని, ఏదో కారణం లేకుండా ఉద్యోగం ఇచ్చినట్లయితే 'అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్'లో పిటిషన్ వేసుకోవాలని అవేమి లేకుంటే.. ఇంకో విధమైన సవ్యమైన కారణం కలిగి ఉండి. ఉద్యోగం రాకుండా ఉంటే ప్రభుత్వంపై ఎలాంటి కేసు పెట్టడానికి వీలుండదు.

నాకు 60 సంవత్సరములు మా నాన్న చిన్నాన్న ఇద్దరు అన్నదమ్ములు. వాళ్లు చిన్న వయస్సులో ఉన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారట. వాళ్ళమేనత్త ఎవరో పెంచి పెద్ద చేశారని చెబుతారు. మా నాన్న వాళ్ళ అమ్మదో లేక అవ్వదో తెలియదుగాని కొంత ఆస్తి వుండినది. వాళ్ల పెద్ద వాళ్ళైన తర్వాత ఇరువురూ పంచుకొన్నారు. పార్టీకర్తలు వ్రాసి రిజిస్టరు చేసుకొన్నిరు. అందులో దౌహిత్రాంశ వలన మనకు లభించిన ఆస్తిని పంచుకొంటున్నాము అని వ్రాసి వుంది. మా నాన్నకు నేను ఒక్కర్తే కుమార్తెను. మగపిల్లలు లేరు. మా చిన్నాన్నకు సంతానం లేదు. మా నాన్న చనిపోయి దాదాపు 30 సం॥లు అయినది. మా చిన్నాన్న చనిపోయేటపుడు ఆస్తి ఎవ్వరికి వ్రాసి రిజిస్ట్రేషన్ చేయలేదు. మా పిన్నమ్మకు వాళ్ళ తమ్ముడిపై అభిమానం. భర్త చనిపోయినప్పటి నుండి ఆమె మంచి చెడ్డలు వాళ్ళే చూస్తున్నారు. ఆమె పేరుతోనే సిస్తులు ఇంటి పన్నులు కడుతున్నారు. ఆమె ఆస్తిని అనుభవిస్తున్నారే తప్ప ఆమెను సరిగా చూడటం లేదు. ఇప్పటికీ ఆమె వండుకు తింటుంది. మేము చూస్తామంటే రాదు. ఆమె ఆస్తి ఎవ్వరికి రాసి రిజిస్టరు చేయకపోతే ఆస్తికి వారసులు ఎవరు? నాకుగాని, నా పిల్లలకుగాని వచ్చే అవకాశం ఉందా? వారు రిజిస్టరు చేయించుకోకుండా తెల్లకాగితంపై రావాయించుకొంటే చెల్లుతుందా! ఇది ఆడవాళ్ళ ఆస్తి నీకే రావాలి అని కొంతమంది చెబుతున్నారు. అది ఎంతవరకు నిజం? తగిన సలహా ఇవ్వగలరు.

యం. శేషమ్మ,
గూడూరు, నెల్లూరుజిల్లా.

మీ నాన్నగారి వాటా ఆస్తి మీకు చెందుతుంది. అది మీరు సర్వే హక్కులతో అనుభవించవచ్చును. మీ చిన్నాన్నగారి వాటా ఆస్తి ఆయన తదనంతరం ఆయన భార్య అయిన మీ పిన్నికే చెందుతుంది.హిందూ వారసత్వ చట్ట ప్రకారం మొదటి వర్గంలో భార్య, బిడ్డలకు చెందుతుంది. వారు లేని ఎడల రెండవ వర్గంలో తల్లిదండ్రులకు చెందుతుంది. వారు లేని ఎడల మూడవ వర్గంలో అన్నాదమ్ములకు, అక్కాచెల్లెలకు చెందుతాయి. ఇలాంటివే ఏడు దశలున్నావి. ఇప్పుడు మీ పిన్నిగారికి మొదటి దశ వారు లేరు. రెండవ దశ వారు కూడా లేరు. మూడవ దశలో తమ్ముడు ఉన్నట్లు తెలిపారు. కాబట్టి మీ పిన్నమ్మ వీలునామ రాయకపోతే హిందూ వారసత్వ చట్ట ప్రకారం ఆమె వాటా ఆస్తి ఆమె తమ్ముడుకే చెందుతుంది. మీకు గాని, మీ పిల్లలకు గానీ వచ్చే అవకాశం లేదు. స్థిరాస్థి విషయంలో రిజిస్ట్రేషన్ తప్పదు అయినా కొన్ని పరిస్థితుల్లో తెల్ల కాగితం తదుపరి రిజిస్ట్రేషన్ చేయించుకున్నా చెందుతుంది. స్త్రీల ఆస్తి కావున అది మీకు రావాలన్నది నిజం కాదు.

జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

ఇంటి సంగతులు

హిమ

రంగు లైట్లతో మానసిక వత్తిడి మాయం?

సాయంత్రమైంది...అలసటగా ఆఫీసు నుంచి బయలుదేరారు. నీరసంగా ఇంట్లోకి అడుగుపెట్టారు. ఆశ్చర్యం...మీ అలసటా, శ్రమా చిటికెలో మాయమయ్యాయి. మీ మనసంతా హుషారుగా ఉంది. ప్రపంచంలో ఉన్న ఆనందం మొత్తం మీ ఇంట్లోనే ఉన్నట్లనిపిస్తోంది. ఇంట్లోని ప్రతివస్తువూ కొత్తగానూ, ఆకర్షణీయంగానూ...అందంగానూ కనిపిస్తున్నాయి.

అదేంటి ఆఫీసు నుంచి ఇంటికొస్తే దిగాలుగా, నీరసంగా అనిపించాలే?! హుషారుగా అనిపించడమేంటి? అసలిదెలా సాధ్యం అనుకుంటున్నారా? "ఇంటికి దీపం ఇల్లాలు" అనే సామెత మీకు గుర్తుంది కదా! దీన్నే కొంచెం మార్పుచేసి "ఇంట్లో దీపాలను చక్కగా అమర్చుకోవాలి" అని ఈ కాలానికనుగుణంగా అనుకోవాలి. అర్థం కాలేదా? ఇల్లాలు ఇంటికి దీపంలాగా నట్టింట వెలుగుతూ ఇంట్లోనే ఉండాలి, అన్నీ సర్దుకురావాలి, మగాడు మహారాజులా వీధులేలి సంపాదించుకురావాలి అనే రోజులు పోయాయి మరి! ఇప్పుడు బండికి రెండుచక్రాల్లా భార్యా భర్తలిద్దరూ సంపాదించాల్సిన పరిస్థితులూ వచ్చాయి. నానాటికీ పోటీ పెరిగిపోతున్న నేటి తరుణంలో వీరిపై ఒత్తిడి అధికమౌతోంది. ఇలాంటి పరిస్థితుల్లో .వీరు ఇంటికొచ్చినా చాలాసేపటి వరకూ ఆఫీసు విషయాలే ఆలోచిస్తూ ముభావంగానే ఉంటారు. వీరి మూడ్‌ను మార్చగలిగిన శక్తి "ఇంటి లైట్ల అమరిక(హోమ్ లైటింగ్ సిస్టం) కీ ఉందంటున్నారు.

> ***సంస్కరణల ఫలితంగా నేడు భార్యాభర్తలిద్దరూ పనిచేయాల్సిన తప్పనిసరి పరిస్థితేర్పడింది. నానాటికీ పోటీ పెరిగిపోతున్న నేటి తరుణంలో వీరిపై ఒత్తిడి అధికమౌతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వీరు ఇంటికొచ్చినా చాలాసేపటి వరకూ ఆఫీసు విషయాలే ఆలోచిస్తూ ముభావంగానే ఉంటారు. వీరి మూడ్‌ను మార్చగలిగిన శక్తి "ఇంటి లైట్ల అమరిక(హోమ్ లైటింగ్ సిస్టం)"కీ కూడా ఉంది.***

అంటే...

ఇంట్లో మనం వాడే బల్బులు వివిధ రంగులలో కాంతివంతంగా ఉండేట్లు అమర్చుకోవడం. దీని వల్ల ఇంటికి చాలా అందం వస్తుంది. ఇంట్లో ఎప్పుడూ వెలుతురు అవసరమయ్యే చోట ఫ్లోరోసెంట్ లైట్స్ ఉంచాలి. అలాగే ఆకుపచ్చ, ఎరుపు లైట్స్‌కూడా ఉంచుకోవాలి. నిరుత్సాహంగానూ, వ్యాకులతగానూ అనిపించినప్పుడు వీటిని వెలిగిస్తే మంచి ఫలితం ఉంటుందని లైట్ థెరపీ చెబుతోంది. నీలి రంగు లైట్లు మానసిక వత్తిడిని తగ్గిస్తాయని శాస్త్ర వేత్తల పరిశోధనలో తేలింది. ఇంట్లో ఏదైనా పార్టీ ఉన్నప్పుడు వెలిగిస్తే అతిథులనూ అలరిస్తాయి.

గదులను బట్టే లైటింగ్...

టీవీ రూంలో లైటు నేరుగా టీవీ మీద పడకుండా చూసుకోవాలి. వంటింట్లో మెయిన్ బల్బుతో పాటు కప్‌బోర్డ్ దగ్గరా ఓ బల్బు అమర్చుకోవాలి. ఇంట్లో రాత్రిపూట జీరోవోల్టు బల్బువేసి ఉంచుకోవాలి. రాత్రిపూట మంచి నీళ్లకోసం లేచినప్పుడు చీకట్లో తడుముకోవాల్సిన అవసరముండదు. మీ ఇంట్లో చిన్న లాన్ ఉందా? అయితే దానిలోని చెట్లకు చిన్న బల్బులు కట్టండి. మీరు రాత్రిపూట లాన్‌లో తిరిగేటప్పుడు ఇవి వెలిగించుకుంటే చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. మెట్ల దగ్గరా, బాల్కనీలోనూ అర్నమెంటల్ లైట్స్ గానీ, రకరకాల డిజైన్స్ ఉన్న ల్యాంప్ షేడ్స్ గానీ ఉపయోగించాలి. మీ దగ్గర ప్లెయిన్ లాంప్‌షేడ్స్ ఉన్నాయా? అయితే దానికి సరిపోయే లేస్ తెచ్చి అతికిచ్చేయండి. దానిపై చిన్న చిన్న పూసలు, అద్దాలు , థర్మకోల్‌తో చేసిన చిన్నచిన్న బాల్స్ అతికిస్తే చాలు అది డిజైన్ లాంప్ షేడ్ అయిపోతుంది.

శుభ్రం చేయండిలా...

మనం ల్యాంప్ షేడ్స్ ఎంత అందంగా తీర్చిదిద్దుకున్నా వాటిని శుభ్రం చేయకపోతే అసలు చూడాలనే అనిపించదు. అందుకే ఎప్పటికప్పుడు ల్యాంప్‌షేడ్సును శుభ్రంగా ఉంచుకోవాలి. ప్లాస్టిక్ ల్యాంప్ షేడ్సయితే సబ్బునీటితో శుభ్రం చేయొచ్చు. దీనిలో లోహపు భాగాలుంటే పొడిబట్టతో తుడవాలి. క్లాత్ ల్యాంప్ షేడ్ అయితే... డ్రైక్లీనింగ్ స్ప్రేతోనూ, లెదరయితే బ్రెడ్ ముక్క ఓట్‌మిల్‌లో ముంచిన దూదితోనూ శుభ్రం చేయొచ్చు. మీ ల్యాంప్ షేడ్ మడతలుగా ఉన్నట్లయితే...పాత షేవింగ్ బ్రష్షుతో శుభ్రం చేయొచ్చు. దుమ్ము దులిపేందుకు రకరకాల డస్టర్లు మార్కెట్లోకొస్తున్నాయి. ఏ పద్ధతిలో అయినా సరే బల్బులు, ట్యూబ్ లైట్లని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి. అప్పుడే అవి మీ చూపులను మరింత ఆకట్టుకుంటాయి. *

అలరించే రంగుల రాగమాలికలు

నేర్చుకుందాం...రా!

అగస్త్యరాజు లక్ష్మీ సూర్యకళ

క్రిందటి వారంపేయింటింగ్ చేయడానికి కావలసిన బ్రష్‌లు, రంగులు మొదలైనవాటి గురించి తెలుసుకున్నాం కదా? ఈ వారం పేయింటింగ్ వేయడమెలానో నేర్చుకుందాం. మనకు నచ్చిన డిజైన్ ఎలావేసుకోవాలి? వాటికి రంగులను ఎలానింపాలి? షేడ్స్ ఎలా ఇవ్వాలి? కలర్ కాంబినేషన్ మొదలైన విషయాలను తెలుసుకుందాం.

డిజైన్

డిజైన్స్‌ని చెయ్యి తిరిగిన వాళ్ళయితే నేరుగా అవుట్‌లైన్ వేసుకొని తరువాత రంగులను వేయవచ్చు. లేకపోతే మార్కెట్లో బ్లాక్ అండ్ వైట్ కార్బన్ పేపర్స్ దొరుకుతాయి. వాటిని ఉపయోగించి మనకు నచ్చిన డిజైనును వేసుకోవాలి. లేదా బయట డిజైన్ వేయించుకుని మనం రంగులు వేసుకోవచ్చు.

కాంబినేషన్స్ : ఇక రంగుల విషయానికి వస్తే ఏ రంగు బ్యాక్ గ్రౌండ్‌కి ఏ రంగు నప్పుతుందో అనేది టూకీగా చూద్దాం.

తెలుపు : అన్ని రంగులూ నప్పుతాయి.

నలుపు: సిల్వర్, కాపర్, గోల్డ్ మరియు మామూలు రంగులయితే తెలుపు, పసుపు, బేబీపింక్ మొదలైనవి

వైలెట్ : వైట్, రెడ్, గ్రీన్, మెజంటా, లైట్‌పింక్ మొదలైనవి

పసుపు:వైలెట్, మెరూన్, బ్లూ, రెడ్, శాప్‌గ్రీన్ మొదలైనవి

ఆకుపచ్చ : పింక్, పసుపు, అరెంజ్, మొదలైనవి

పైన చెప్పిన కాంబినేషన్స్ కాకుండా ఇంకా రకరకాల కాంబినేషన్స్ మనం తయారు చేసుకోవచ్చు.

ఇక పేయింటింగ్ చేయడం ఎలాగో చూద్దాం. ఈక్రింది పువ్వుని అంచెల వారీగా బొమ్మల సహాయంతో నేర్చుకుందాం.



పువ్వులోపల ఫ్లాట్ బ్రష్‌తో పసుపు రంగు పూయాలి. ఒకేసారి ఎక్కువ రంగు తీసుకోకుండా కొంచెం కొంచెం తీసుకుని ఒకే డైరెక్షన్‌లో నింపుకోవాలి. అప్పుడే పాచ్‌లు పాచ్‌లుగా లేకుండా, ముద్దగా లేకుండా రియల్‌గా కనిపిస్తుంది.



తరువాతి స్టెప్‌లో పాయింటెడ్ బ్రష్‌తో బ్లాక కలర్‌తో అవుట లైన గీసుకోవాలి. లేదా అవుట్ లైన్ ట్యూబ్‌తో కుడ నుంచి ఎడమ వైపుకి వేసుకోవాలి. అంటే ఒక గీతని వేసేటప్పుడు ఒకే లైన్‌లో గీస్తూ పోవాలి. సగం అటునుంచి సగం ఇటునుంచీ గీస్తే బావుండదు.



ఇక చివరిగా షేడ్స్ ఎలా ఇవ్వాఅలో చూద్దాం. దీనికీ ఫ్లాట్ బ్రష్‌నే ఉపయోగించుకోవాలి. బ్రౌన్‌కలర్‌తో, పెటల్స్ (పూరేక్కలు) కలిసే చోట నుండి ఒకే దిశలో స్ట్రోక్స్ ఇవ్వాలి. మధ్యలో నుంచి చివరికి స్ట్రోక్స్ ఇవ్వ కూడదు. పైన చెప్పుకున్న విషయాలు ఆకులకూ వర్తిస్తాయి.



సీరియల్

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న



మాధవి

గతవారం కథలో...
తనకోసం స్వయంవరం
ప్రకటిస్తారని, ఓ మంచి
వరుణ్ణి ఎన్నుకుని
వివాహమాడతానని
అపురూప సౌందర్యరాశి
మాధవి ఆశలసౌధంలో
ఉండగా...
యయాతి మహారాజు
ఆమెను గాలవుడు అనే
మునివర్యుడుకి దానంగా
ఇచ్చేశాడు.

(2వ భాగం)

మాధవి అపురూప సౌందర్యాన్ని చూడగానే గాలవముని మనసు పరవశించింది.

దానంగా పుచ్చుకున్న ఆ అందగత్తెనే ఓరకంట చూస్తున్నాడు. ఈ కన్యను మారకం వేసి తన గురుదక్షిణకు కావాల్సినవాటిని సంపాదించాల్సిన పని లేకపోతే ఈమె తనదే కదా... అసలు తన గురువుగారు ఇలాంటి గురుదక్షిణ ఎందుకడిగారో కదా అనుకుంటున్నాడు. ఊహలు ఊయలలో డోలలూగుతూంటే గతం కళ్లముందు కదలాడింది.

* * *

గాలవుడు నదీస్నానం చేసి ఉదయభానుడికి నమస్కరించి వచ్చి ఆశ్రమంలోని వున్న చెట్టుకింద కూర్చున్నాడు. పండ్లతో నిండిన పచ్చటి వృక్షాలపై పక్షులు కిలకిలారావాలు చేస్తున్నాయి. అనేకరకాల పూలమొక్కలపై సీతాకోకచిలుకలు ఆటలాడుతున్నాయి. చల్లగాలికి కొమ్మలు రెమ్మలు అల్లల్లాడుతూ ఎంతో హాయిగా వుంది. ఒకపక్కగా ఆవులు, దూడలు గడ్డిమేస్తున్నాయి. జింకపిల్లలు అల్లరిగా అటూఇటూ పరిగెడుతున్నాయి.

ఇంతలో సుపర్ణుడు, మనుస్వతుడు వచ్చి గాలవుడిపక్కన కూర్చున్నారు.

"ఏంటి గాలవా, విచారంగా వున్నావు?" అనడిగాడు సుపర్ణుడు.

"నాకిదే చివర్రోజుకదాని బాధగా వుంది" అన్నాడు గాలవుడు.

"బాధెందుకు? పూర్తి పాండిత్యాన్ని

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి" అన్న గురువుగారి ఆ కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.)

సంపాదించావని గురువుగారే మెచ్చుకున్నారు. మావి వట్టి మట్టిబుర్రలు. కుడిచెవితో వింటే ఎడంచెవిలోంచి పోతోంది" అన్నాడు మనుస్వతుడు.

"ఎదగడానికి తొందరేం అక్కర్లేదు, మీరు కూడా అన్నీ నేర్చుకుంటార్లే"

"ఆరోజు రావాలిగా. నిన్ను చూస్తే ఈర్ష్యగా వుంది. రాజులు, మంత్రులదగ్గరికెళ్లి నువ్వు ఏదైనా కోరుకోవచ్చు"

"కానీ నాకు చాలా అసంతృప్తిగా వుంది సువర్ణా, విశ్వామిత్రులవారికి నేను గురుదక్షిణ ఇవ్వనేలేదు"

వెనుకనుండి వచ్చిన విశ్వామిత్రుడు "నువ్వు చేసిన సేవే నాకు గురుదక్షిణ గాలవా... అంతకంటే ఇంకేం అక్కర్లేదు" అన్నాడు.

"కానీ, గురుదక్షిణ ఇస్తేనే కానీ ఫలితం వుండదంటారు కదా గురువర్యా"

"అది అందరికీ వర్తించదు. నీకు ఇవ్వగలిగే శక్తి వుంటే నేనే అడిగేవాడిని"

ఆ మాట గాలవునికి అవమానంగా అనిపించి "నేను ఇవ్వలేని శక్తిహీనుణ్ణి అనే కదండీ మీ ఉద్దేశం?!"

"అదేంకాదుగానీ, నీనుండి నేనేం ఆశించడంలేదు. విద్యార్థిదశ పూర్తయ్యింది కనుక గృహస్థాశ్రమం స్వీకరించి సంతోషంగా జీవించు"

"ముందు మీరు గురుదక్షిణ అడిగితేనే ఈ దశ పూర్తవుతుంది గురువుగారూ"

గాలవుడు అదే విషయాన్ని సాగదీస్తూ మొండిపట్టు పట్టడంతో విశ్వామిత్రుడికి కోపం ముంచుకొచ్చింది. 'వీడికి ఇంత పొగరేమిటి? అర్భకుడిని ఇబ్బందిపెట్టడం ఎందుకని ఏమీ అక్కర్లేదయ్యా నాయనా అంటే వినిపించుకోడే? అడగాల్సిందేనని మూర్ఖంగా వాదిస్తాడే?! తాను దేనికోసమైనా శిష్యుల్ని అడగాల్సిన అవసరం వుందా? తన తపశ్శక్తితో కోరుకున్నది క్షణంలో సాధించగలడని వీడికి తెలీదా? సరే...ఇతడి తిక్క కుదర్చాల్సిందే. తెచ్చివ్వలేనిది అడిగి ఈ గాలవుడు ఎలా తెల్లమొహం వేస్తాడో చూస్తాను' అనుకుని నెమ్మదిగా తల పంకించాడు.

"ఏంటి, గురువుగారూ ఆలోచిస్తున్నారు?"

"గురుదక్షిణ ఇస్తానంటున్నావుగా... ఒకపని చెయ్యి. ఒళ్లంతా తెల్లగా వుండి, చెవులు మాత్రం నల్లగా వుండే గుర్రాలు తెచ్చివ్వు. ఒకటో రెండో కాదు, అలాంటివి ఎనిమిదొందలు కావాలి. సరేనా?!"

ఆ మాట విన్న గాలవుడే కాదు, పక్కనున్న ఇతర శిష్యులు కూడా ఆశ్చర్యపోయారు.

'ఇదేంటి, తను మంచి మనసుతో గురువుగారి రుణం తీర్చుకోవాలనుకుని దక్షిణ కోరమంటే ఈయన ఇలాంటి విడ్డూరమైన కోరిక కోరారు? పుణ్యానికిపోతే పాపం ఎదురైందన్నట్లు విశ్వామిత్రులవారికి కోపమొచ్చిందా ఏమిటి? ఈ పని తనవల్ల అవుతుందా? ఇంతటి అగ్నిపరీక్ష పెట్టారేంటి?' అనుకుని భయపడ్డాడు గాలవుడు. కానీ మనసులోని ఆందోళన పైకి కనబరచక "అలాగే గురుదేవా" అని నమస్కరించి, మిత్రులవంక తిరిగి మౌనంగా తల పంకించి అక్కణ్ణించి బయల్దేరాడు.

విశ్వామిత్రుడు గంభీరంగా తలాడించాడు. మిగిలిన శిష్యులిద్దరూ నోరు తెరుచుకుని చూస్తున్నారు.

✻ ✻ ✻



వేగంగా నడుచుకుంటూ ఆశ్రమం దాటాక ఓ చెట్టుకింద కూర్చున్నాడు గాలవుడు. అతనికిప్పుడు అగమ్యగోచరంగా వుంది. ఎక్కడికెళ్లాలో, ఏంచేయాలో పాలుపోవడంలేదు. అలా శూన్యంలోకి చూస్తూ చాలాసేపు కూర్చున్నాడు. కొంతసేపటికి అతని దృష్టి ఎదురుగావున్న జామచెట్లపై పడింది. కొమ్మను వంచి రెండు దోర జామపళ్లు తెంపి తిన్నాడు. అంతవరకూ అయోమయంగా వున్న గాలవుడికి వున్నట్టుండి ఏవేవో ప్రవచనాలు, శాపాలు, వాటి విమోచనాలు, వాటి వెనుకుండే ప్రయోజనాలు గుర్తొచ్చి ఆశాజనకంగా అన్పించింది. 'గురువుగారు కోపంతోనే తనను ఇంత దుస్సాధ్యమైన కోరిక కోరినప్పటికీ అందులో ఏదో అర్థం దాగేవుంటుంది. లేనిపక్షంలో ఫలానా చెట్టు ఆకులు ఒక కోటి లెక్కబెట్టి తీసుకురమ్మనడమో, మరేదో అలాంటి పనిచెప్పి కష్టపెట్టేవారు. అంతేగానీ అలాంటి గుర్రాలెందుకు అడుగుతారు? ఇందులో ఏదో ఆంతర్యముంది. దీన్ని సాధించేక్రమంలో ఏదో గొప్ప మేలు ఒనగూరనుంది. అది మాత్రం కచ్చితం. కనుక ఎన్ని కష్టాలకైనా సరే ఓర్చి గురువుగారు చెప్పినపని చేయాలి. భూమండలం మొత్తం శోధించైనా సరే ఆ దక్షిణ ముట్టజెప్పాలి' అనుకున్నాడు గాలవుడు. అప్పటిగ్గానీ గాలవుడి అశాంతి తగ్గలేదు. సన్నటి చిరునవ్వు అతని పెదాలమీద మెరిసి, హాయిగా ఊపిరితీసుకున్నాడు.

"గురుదక్షిణ ఇస్తానంటున్నావుగా... ఒకపని చెయ్యి. ఒళ్లంతా తెల్లగా వుండి, చెవులు మాత్రం నల్లగా వుండే గుర్రాలు తెచ్చివ్వు. ఒకటో రెండో కాదు, అలాంటివి ఎనిమిదొందలు కావాలి. సరేనా?!" అన్నాడు విశ్వామిత్రుడు.

ఉన్నట్టుండి ఒక పెద్ద కట్లపాము చెట్టుకొమ్మమీదినుండి గాలవుడి ఎదురుగా టప్పున పడదంతో ఉలిక్కిపడి ఈలోకంలోకి వచ్చాడు. మరుక్షణం చెమటలు పట్టాయి. శరీరం కంపిస్తూండగా గుడ్లప్పగించి చూడసాగాడు. రెండునిమిషాల్లో ఆ పాము దానంతట అది పొదల్లోకి వెళ్లిపోయింది.

"ఏంటి మునికుమారా, ఇన్నాళ్ళుగా అడవిలో వుంటూ ఒక పామునుచూసి ఇంత భయపడితే ఎలా?" అని వినిపించడంతో ఎవరా అని ఆశ్చర్యంగా చూశాడు గాలవుడు.

ఎదురుగా గరుత్మంతులవారు. ఆయన విశ్వామిత్రులవారి సహాధ్యాయి కావడంతో అప్పుడప్పుడు వచ్చివెళ్తుంటారు.

"ఆశ్రమంలో ఏ విషజంతువూ ఏమీ చేయదు. కానీ..." అంటూ తడబడ్డాడు.

"ఎక్కడా ఏమీ చేయవు. మనం వాటికి హాని తలపెట్టనంతవరకూ అవి మనజోలికిరావు. ఇంతకీ నువ్వెక్కడికి వెళ్తున్నావు?"

గాలవుడు క్లుప్తంగా విషయం చెప్పాడు.

"ఇంతటి అద్భుతం సాధించాలని బయల్దేరినవాడివి చిన్నపామును చూసి భయపడితే ఎలా నాయనా?!" అంటూ నవ్వాడు గరుత్మంతుడు.

గాలవుడు చిన్నబోయి చూస్తోంటే భుజమ్మీద చెయ్యేసి "విజయోస్తు" అన్నాడు. అటుతర్వాత అరణ్యప్రయాణపు మెలకువల గురించి హితబోధ చేశాడు.

కాసేపటికి "స్వామీ, నాకేదైనా తరుణోపాయం చెప్పగలరా?" ధైర్యం తెచ్చుకుని అడిగాడు గాలవుడు.

"యయాతి మహారాజు ఎంతో ధనవంతుడు. మంచి దానగుణం కూడా వుందని విన్నాను. అతడు నీ కోరిక తీర్చగలడనుకుంటున్నాను"

గాలవుడి కళ్లు మెరుస్తుండగా గరుత్మంతుడికి కృతజ్ఞతలు చెప్పుకుని ప్రతిష్ఠానపురం దిక్కుగా బయల్దేరాడు.

ఇంకా వుంది.

విశ్వామిత్రుడు కోరిన గురుదక్షిణకు, మాధవిని దానంగా పుచ్చుకోవడానికి గల సంబంధం ఏంటి? అంత సులువుగా కన్న కూతుర్ని యయాతి ఎలా దానం చేయగలిగాడు? మాధవి సవతి తల్లి దేవయాని పాత్ర ఏమిటి? రాబోయే సంచికలో..

క్యాంపస్ ఛోట్

బీ బ్రేవ్ యార్

కె. శివలీల

వీరిలోనే మరీ చలాకీ విద్యార్థులు ఉపాధ్యాయులనే ఆటపట్టిస్తుంటారు. వారికి నిక్‌నేమ్స్ పెడుతుంటారు. ఇవి సరదాగానే అనిపించినా మోతాదు మించితే ఉపాధ్యాయులకు అసహనాన్నే కలిగిస్తాయి.

టంగ్...టంగ్...టంగ్... గడియారం పన్నెండు గంటలుకొట్టింది. “బీ బ్రేవ్ యార్” ముక్తకంఠంతో వారు నవ్వుతూ చెబుతున్నారు. ఇక అభ్యర్థించినా లాభంలేదనుకున్నారు. ముందుకు నడిచారు. లాబొరేటరీని సమీపించారు. తలుపు మెల్లగా తోసారు. కిర్రుమంటూ తెరుచుకుందది. వరుసగా అస్థిపంజరాలు... వికటాట్టహాసం చేస్తూ “రా...రమ్మని” ఆహ్వానిస్తున్నట్లున్నాయి. వెన్ను జలదరించింది. శరీరం కంపించిపోయింది. వెనక్కెళదామనుకున్నారు. పారు శిక్షించే విధానం గుర్తొచ్చింది. దానికన్నా ఇదే నయమనుకున్నారు. ఒక్కో అస్థిపంజరం ముందు ఒక్కో చాక్లెట్ ఉంచుతున్నారు. ఒకటి... రెండు... మూడు... చివరి చాక్లెట్...ప్రాణాలరచేతిలో పెట్టుకుని పరుగులాంటి నడకతో తలుపు వైపు అడుగులేశారు. తెరిచేందుకు చేయి చాపారు. ఇంతలో... భుజంపై పడిందో బరువైనచేయి. అంతే... కెవ్వున అరిచి స్పృహ తప్పి పడిపోయారు.

* * *

ఫ్రెష్ అవుదామని బాత్‌రూంలోకెళ్లారు. ముఖం కడుక్కుంటూ అద్దంలో చూసుకుంటున్న మీకు అకస్మాత్తుగా...తెల్లటి గ్లౌజులతో రక్తం ఓడుతున్న చేతులు కనిపించాయి. భయంతో తలుపు దగ్గరకు పరుగుతీశారు. ఆశ్చర్యం...ఎంత ప్రయత్నించినా తలుపులు తెరుచుకోవట్లేదు.

* * *





మీకూ ఇలాంటి కలలే వస్తున్నాయి కదూ? ఖచ్చితంగా వస్తాయి. కొత్తగా కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకీ ఈ అనుభవం సర్వసాధారణమే. ప్రశాంతంగా నిద్రపోవాల్సిన సమయంలోనూ ర్యాగింగ్ గురించి ఆలోచిస్తూ ఇలాంటి కలల్ని కనేవారు కొందరైతే...దీన్ని తేలిగ్గా తీసుకుని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై దృష్టి కేంద్రీకరించేవారు మరికొందరు. వీరిలోనే మరీ చలాకీ విద్యార్థులు ఉపాధ్యాయులనే ఆటపట్టిస్తుంటారు. వారికి నిక్‌నేమ్స్ పెడుతుంటారు. ఇవి సరదాగానే అనిపించినా మోతాదు మించితే ఉపాధ్యాయులకు అసహనాన్నే కలిగిస్తాయి.

“అది హిస్టరీ క్లాసు... కొందరు మాట్లాడుకుంటున్నారు. మరికొందరు తమకిష్టమైన మ్యాగజైన్స్ చదువుకుంటున్నారు. లెక్చరర్ పాఠం చెబుతూనే ఉన్నారు. ఇదేంటి అనుకుంటున్నారా? అదంతే! ఎందుకంటే ఆయనకు రెండు కళ్లూ లేవు. వీరి ప్రవర్తన వల్ల పాఠాలు వినాలనుకునే వారికీ ఏకాగ్రత కుదిరేది కాదు. చివరికీ విషయం మా ప్రిన్సిపల్ దాకా వెళ్లింది. ఆయన తీవ్రంగా మందలించారు. ఆ తరువాత వీరి అల్లరి తగ్గింది.” అని విద్య చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో చదివిన ఈమె ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని.

“మాది ప్రయివేట్ కాలేజ్. మా ఫిజిక్స్ లెక్చరరునందరూ తెగ కామెంట్ చేసేవారు. ‘ఈయన క్లాసు వింటే టైం వేస్ట్’ అని అంటూ కొందరు బయటికెళ్లిపోయేవారు. ప్రిన్సిపల్ మందలించబోతే... ‘నువ్వడిగినంత డబ్బు కడుతున్నాం. నీకిష్టం లేకపోతే...మా డబ్బు మాకిచ్చెయ్. వెళ్లిపోతాం’ అని డిమాండ్ చేశారు. దాంతో ఆయన మౌనం వహించారు.” అని మానస చెప్పారు. సంస్కరణల ఫలితంగా ‘చదువుకునే దశ నుంచి చదువుకొనే’ పరిస్థితి దాపురించింది. ఈ తరుణంలో ఉపాధ్యాయులు విద్యార్థులపై పట్టుకోల్పోతున్నారని తెలిపేందుకిది చక్కటి ఉదాహరణ.

సినిమాల్లో చూపించే సన్నివేశాలు వింత పోకడలకు దారితీస్తున్నాయి. “తామూ అలాగే ఉండాలేమో...కాలేజ్ లైఫ్ అంటే అలా ఎంజాయ్ చేయడమేనేమో...” అనే భావనలోకి యువతను నెట్టేస్తున్నాయి. కాలేజీ లైఫ్ జీవితానికొక పునాది. అక్కడే దాన్ని మనం పటిష్ట పరుచుకోవాలి. విద్యార్థి ప్రవర్తనను బట్టే ఉపాధ్యాయులు వారిపై ఒక అభిప్రాయాన్ని ఏర్పరుచుకుంటారు. మంచి విద్యార్థి అనుకున్న వారికి ఎటువంటి సహాయాన్నందించడానికైనా ఉపాధ్యాయులు వెనుకాడరు. ఫ్రెండ్స్! మీకేమని పిస్తోంది. మంచి విద్యార్థి అనిపించుకోవాలనే కదూ? అయితే వెంటనే ఇలాంటి వాటికి గుడ్‌బై చెప్పేయండి. *

సినిమా కబుర్లు

గుమ్మడి వెంకటేశ్వరరావుగారు తన యాభై ఏళ్ల నట జీవితంలో చెప్పుకో దగ్గ తీపి గుర్తులు, చేదు అనుభవాలు 'స్నేహ' పాఠకులతో గత వారంనుంచి పంచుకుంటున్నారు. తెరమీది, తెరవెనుక సంగతులెన్నో ముచ్చటిస్తున్నారు. ఈ వారం ఏం కబుర్లు చెబుతున్నారో చూద్దాం...

చందు

సుందరయ్యతో తగాదా !!

- గుమ్మడి



జాక్‌పాట్ మనస్తత్వం

వెనుకటి రోజుల్లో ఒక సినిమా తీయాలంటే ఆరు నెలలపాటు దానికి సంబంధించిన కథపై చర్చలు జరిగేవి. తదనంతరం కథకు తగ్గ ఆర్టిస్టులను వెతికి వెతికి ఎన్నుకునేవారు. ఫలానా క్యారెక్టరా... అయితే ఫలానా నటుడు పనికొస్తాడు... అతనెక్కడ దొరుకుతాడో, అతనికి ఎప్పుడు వీలు కలిగే అవకాశం ఉందో చూడాలి అని అనుకునేవారు. పాత్రకు తగ్గ వ్యక్తి దొరికాడనుకునేంత వరకూ నిద్రపోయేవారు కాదు. అలాగే నటీమణుల గురించి కూడా... ఇప్పుడా... ఆరు రోజుల్లో స్క్రిప్ట్, హోటల్ రూమ్ నుంచి స్టూడియోకు వచ్చేలోపు మాటలు రాసేస్తున్నారు. షాట్‌లో, సెట్‌లో కూర్చుని రాస్తున్నారు. ఒకే షాట్‌ని పది రకాలుగా తీస్తున్నారు. టెక్నికల్‌గా పురోగతి సాధించినా అసలు కథ శూన్యం. ఇక ఆ సినిమా ఆడుతుందా, పోతుందా అనేది జాక్‌పాట్. ఈ జాక్‌పాట్ మనస్తత్వం ఎక్కువైపోయింది.

తులసి వనంలో గంజాయి మొక్క

నాటి నిర్మాతలు వ్యాపార దృక్పథంతో సినిమాలు తీసినా సమాజం, దేశం పట్ల బాధ్యత ఉండేది. అశ్లీలానికి తావీయకుండా సంప్రదాయబద్ధంగా, సందేశాత్మక కోణంలో చిత్రాలు రూపొందించారు. 'ఇల్లరికం', 'తోడు దొంగలు', 'పిచ్చి పుల్లయ్య', 'మరో మలుపు', 'నమ్మిన బంటు', 'మా ఇంటి మాలక్ష్మి', 'జ్యోతి' 'మిస్సమ్మ', 'గుండమ్మకథ', తోడికోడళ్ళు వంటి చిత్రాల్లో చూడండి... ఎన్నో కళాత్మక విలువలు, ఆప్యాయతానురాగాలు ప్రతిబింబించే సన్నివేశాలున్నాయి. నేడు ఆ స్వభావంలో మార్పు వచ్చింది. అప్పటి నటుల్లో జీవం ఉండేది. ఇప్పుడు ప్రాణం లేని బొమ్మలు. ఆరోజుల్లో తులసివనంలో గంజాయి మొక్కలా ఒకటో అరో చెడుచిత్రం ఉండేది. ఇవ్వాళ గంజాయి వనంలో తులసి మొక్కలా విలువలున్న చిత్రం ఎక్కడుందా అని వెతుక్కోవాల్సివస్తోంది.

రెండు సంవత్సరాలు నిరీక్షణ

దర్శక, రచయితలు సదరు ఆర్టిస్టులను పిలిపించి, సంభాషించి... "మీ పాత్ర, కథ విషయంలో ఏమన్నా సందేహా లున్నాయా" అని అడిగేవారు. 'దొంగ రాముడు'ను కె.వి. రెడ్డి గారి దర్శకత్వంలో అన్నపూర్ణ సంస్థ రూపొందించ తలపెట్టి ఆయన అందుబాటులో లేకపోవడంతో రెండు సంవత్సరాలపాటు నిరీక్షించి చివరికి ఆయనతోనే ఆ చిత్రాన్ని తీసింది.

రాజేంద్ర ప్రసాద్-ప్రకాష్‌రాజ్-బ్రహ్మానందం

గత ఏడాది నంది అవార్డ్స్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నాను. అప్పుడు రెండు అవార్డులు (బెస్ట్ క్యారెక్టర్, బెస్ట్ సపోర్టింగ్ ఆర్టిస్ట్) ఒకే నటుడు(ప్రకాష్‌రాజ్)కి ఇచ్చారేంటని చాలామంది అడిగారు. అతగాడికి రెండు కాదు.. మూడిచ్చినా తప్పులేదని బదులిచ్చాను. అంతటి కారెక్టర్ యాక్టర్ ప్రకాష్‌రాజ్. అలాగే రాజేంద్రప్రసాద్ వైవిధ్యభరిత నటన, బ్రహ్మానందం కామెడీని బాగా ఇష్టపడతాను.

'ఏప్రిల్ ఫూల్' అయ్యాను

సంవత్సరం సరిగా గుర్తులేదు గానీ మార్చి 31వ తేదీ రాత్రి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో నేను విజయవాడ నుంచి మద్రాస్ వెళ్తున్నాను. నాది పై బెర్త్. బండి కదిలేవరకూ పై బెర్త్ వాళ్ళు కింద బెర్త్‌లో కూర్చోవడం సహజం. కింది బెర్త్‌లో కూర్చోవడానికి వీలులేకుండా ఓ పెద్దాయన పడుకుని ఉన్నారు. గత్యంతరం లేక నా బెర్త్‌లో కూర్చొన్నాను. తలుపులు మూసి ఉండడంతో భరించరాని వేడి. చల్లగాలి లేందే నా ప్రాణం తట్టుకోదు. ఊపిరి ఆడని పరిస్థితి. కుండపోతగా చెమటలు. పై బెర్త్ నుంచి కొంచెం వంగి అయ్యా దయచేసి కొంచెం కిటికీ తలుపులు తీస్తారా అని ఆ పెద్దాయనను అడిగాను. 'కిటికీ లోంచి నా సామాన్లు ఎవరైనా కాజేస్తే' అన్నారు. సామాన్లు పోతాయని భయంగా ఉంటే మీ బెర్త్ కింద పెట్టుకోవచ్చుగదా అన్నాను. 'కిటికీలోంచి ఎవరైనా నన్ను కత్తితో పొడిస్తే' అన్నారు. మీరేం మాట్లాడుతున్నారు. సాటి ప్రయాణికుడిగా వేడుకుంటున్నాను. దయచేసి కిటికీ తలుపులు తెరవండి అంటే 'తీయను... అంతే' అన్నారు. దీంతో ఏమిటింత కటువుగా మాట్లాడుతున్నారని ఉద్రేకపడ్డాను. పడుకున్న ఆయన లేచి 'నువ్వు ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా!' అన్నారు. నువ్వు ఎవరివైతే నాకేమిటయ్యా... కనీసం మానవత్వం కూడా లేకుండా అని గద్దించాను. 'నేను పుచ్చలపల్లి సుందరయ్యను' అన్నారు. అంతే! పిడుగుపడ్డట్టుగా మిన్నకుండా ఉండిపోయాను. మై గాడ్! విద్యార్థి దశ నుంచి ఎంతో అభిమానించే సుందరయ్యగారితోనా నేను ఘర్షణ పడింది. నా ఆరాధ్య దైవంతోనా తగువులాడింది అని బాధపడ్డాను. నా జీవితంలో ఇంతకంటే వేరే దుర్దినం లేదు. ఆయన కట్టుడు పళ్ళను తీసివేయడంతో మొహంలో వచ్చిన మార్పు వల్ల ఆయన్ని గుర్తు పట్టలేకపోయాను. క్షోభపడుతూ క్షమాపణ వేడుకోవడానికి కిందికి చూశాను. అప్పటికే ఆయన నిద్రలోకి జారుకున్నారు. మర్నాడు ఉదయం... సామాన్లు సర్దుతున్న శబ్దం వినిపించింది. ఆయన కాళ్ళమీద పడి క్షమాపణ వేడుకున్నాను. 'ఇందులో నా తప్పూ ఉంది. కొంతమంది నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసింది. నిన్న జరిగిన పార్టీ సమావేశంలో ఈ విషయం ప్రస్థావనకు వచ్చింది. రైల్లోనూ దాడి చేసే అవకాశాలున్నాయని తెలిసింది. రైలెక్కిన నాకు అవే ఆలోచనలు మనస్సులో తిరుగుతున్నాయి. ఈ ప్రభావంతో నేను నీ పట్ల కటువుగా ప్రవర్తించాను. బాధ పడకండి' అని నన్ను భుజం తట్టారు. నాకు అప్పుడొక విషయం గుర్తుకొచ్చి ఇవ్వాళ ఏప్రిల్ ఒకటి కదండీ! నేను ఫూల్ అయ్యాను అన్నాను. ఆయన నవ్వుతూ... నేను కూడా అంతే కదా అన్నారు.

కొనసాగింపు వచ్చేవారం

బాలనేస్తాలు

బహుమతి

అనగనగా ఒక అడవి. అందులో బోలెడన్ని జంతువులున్నాయి. వాటిలో ఒక పులి కూడా వుంది. అది చాలా క్రూర స్వభావం కలది. దయాదాక్షిణ్యాలు లేకుండా కనిపించిన ప్రాణినల్లా తినేస్తుంది. ఓసారి అది వేటకు వెళ్లింది. బాగా బలిసిన గొర్రె కనిపించింది. హాయిగా లొట్టలేసుకుంటూ దాన్ని తినసాగింది. ఇంతలో ఒక ఎముక దాని నోటిలో ఇరుక్కుంది. ఎంతకీ రాలేదు. పైగా నోరు ముయ్యడానికి లేదు. తినడానికి లేదు. బాధ వుండేకొద్దీ పెరగసాగింది. దానికి ఏం చేయాలో తోచలేదు. కనిపించిన జంతువునల్లా సాయం చేయమని అర్థించసాగింది. కానీ ఎవరూ అంగీకరించలేదు.

ఈలోగా అటుగా ఒక వడ్రంగి పిట్ట వచ్చింది. దాన్ని చూచి పులి ఎంతో దీనాతిదీనంగా తనకు సాయం చేయమంది. ఆ వడ్రంగిపిట్టదేమో పాపం జాలిగుండె. వెంటనే పులి నోట్లో ఇరుక్కున్న ఎముకను తన ముక్కుతో తీసేసింది. అందుకు పులి ఎంతో సంతోషించింది. వడ్రంగిపిట్టను ఎంతగానో పొగిడింది.

అప్పుడు వడ్రంగిపిట్ట 'పులి మావా! నీకు సాయం చేశాకదా. నాకు ఏదైనా బహుమతి ఇవ్వవా!' అంది. అప్పుడు పులి పెద్దగా నవ్వి 'నువ్వు నా నోట్లో తల పెట్టినప్పుడు చంపకుండా వదిలెయ్యడమే పెద్ద బహుమతి' అని వెళ్లిపోయింది.

చుక్కలు కలిపితే...

బుజ్జాయిలూ! పక్కన ఎవరో చుక్కల్లో చిక్కారు. పాపం ఎంత ప్రయత్నించినా బయటకు రాలేకపోతున్నారు. మీరేం చేయాలంటే... వరుసగా చుక్కలన్నిటినీ కలపాలి. అప్పుడు ఆ చుక్కల్లో చిక్కుకున్నవారిని బయటకు తీసుకు రావడానికి అవకాశం వుంటుంది. మరి ఆలస్యం ఎందుకు!



కొమ్మను చేరేదెలా!

చిన్నారులూ... కింది బొమ్మ భలేగా వుందికదూ. అందులో వడ్రంగి పిట్టకు ఓ చిన్న సమస్య వుంది. అదేంటంటే... అది నిలబడిన దగ్గరనుంచి కొమ్మమీదకు వెళ్లాలి. అదీ... ఆర్టిస్టు అంకుల్ గీచిన గజిబిజి దారుల్లోంచి. కానీ దానికి ఎలా వెళ్లాలో తెలీడంలేదు. మీరేమైనా సాయం చేస్తారా!



చిన్నారి చిత్రకారులు

సిహెచ్. అజిత్ సాయికృష్ణ,
3వ తరగతి,
శ్రీ వాసవి బాలవిహార్ స్కూల్,
పార్వతీపురం, విజయనగరం.

అఖిల్ యాదవ్,
5వ తరగతి,
పద్మశ్రీ పబ్లిక్‌స్కూల్,
ఇందిరాగాంధి నగర్,
కర్నూలు.

వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో గుర్తుపట్టేశారా! ఈ తాత దక్షిణాఫ్రికాలో నల్లజాతివారి హక్కులకోసం పోరాడాడర్రా! ఏంటి ఆయనెవరో తెలిసిపోయిందా! మరైతే ఇవాళే ఇప్పుడే ... కార్డు తీసుకుని రాసి మాకు పంపండి.

మా చిరునామా:

వీరి వీరి గుమ్మడిపండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

3.7.05 కు **సరైన సమాధానం రాసినవారు**

కె.రవితేజ, 9వ తరగతి, కె.సాయికిరణ్, 6వ తరగతి, ఆనందపురం, విశాఖపట్నం. ఎన్.స్రితారెడ్డి, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి. రోహిత్ రాయ్, 5వ తరగతి, ఆర్ పాస్కల్, ఆదిలాబాద్, కాలువ శ్రీతన్మయ, 3వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. ఎల్.సుధాకర్, 10వ తరగతి, విద్యాభారతి హైస్కూల్, రామన్నపేట, నల్గొండ. పెట్ట మణికుమారి, 7వ తరగతి, కైలాసపురం రోడ్, విశాఖపట్నం. ముల్లా ఇస్మాయిల్, కోడుమూరు. కాలువ శ్రీఅనూహ్య, 7వ తరగతి, బ్రాడీపేట, గుంటూరు. ఆర్.సౌందర్య, 8వ తరగతి, విశ్వశాంతి హైస్కూల్, శ్రీరాంపూర్ కాలనీ, ఆదిలాబాద్. జయశ్రీ, 8వ తరగతి, చిలకలూరిపేట, గుంటూరు. జె.గాయత్రి, నిర్మలా హైస్కూల్, పాండురంగాపురం, బల్లేపల్లి, ఖమ్మం. జి.దీపక్, 5వ తరగతి, చించినాడ, యలమంచిలి, పశ్చిమగోదావరి. జి.సాయిభరత్‌రెడ్డి, 7వ తరగతి, మోదుకూరు, గుంటూరు. జె.కనకలక్ష్మి, 10వ తరగతి, పెళ్లకూరు, నెల్లూరు. ఎం.డి.యాకూబ్‌పాషా, అన్వర్, అంజాద్, మైను, షన్ను, షకీల్, అజయ్, మహేష్, 10వ తరగతి, ప్రభుత్వ పాఠశాల, ఖమ్మం. బి.సతీష్‌కుమార్, 8వ తరగతి, జడ్‌పిహెచ్‌ఎస్, కూడేరు, పి. పావని, 9వ తరగతి, అనంతపురం.

10.7.05 సమాధానం
బృందా కరత్

అది బన్నీవాళ్ల భోజనాల గది. మీరుగాని పరిశీలనగా చూస్తే ఆ గదిలో వున్న పొరపాటేంటో తెలుస్తుంది. ఆ... అందులో కొన్ని వస్తువులు తిరగబడి వున్నాయి. అవేంటో కనిపెట్టి బన్నీకి చెప్పాల్సింది మాత్రం మీరే.

ఏమేం తలకిందులయ్యాయి?

కవల పప్పీలు



పైన కొన్ని కుక్కపిల్లలున్నాయికదా. అన్నీ భలే ముద్దుగా ఒకేలాగా వున్నాయికదూ. కానీ వాటిలో రెండు మాత్రమే కవలలు. అవేంటి?

జవాబులు

ఏమేం తలకిందులయ్యాయి?

పప్పీ, కుర్చీలో పిల్లవాడు, మరో పిల్లవాడి టోపీ, స్టూలు, కిటికీ కర్టెన్, అరమరపైన సీసా, కారు, గోడ గడియారం, గ్లాసు.

కవల పప్పీలు

ఒకేలా వున్న పప్పీలు ఎ, సి

మీరూ బొమ్మలు వేస్తారా!

నేస్తాలూ! పక్కన కొందరు మిత్రులు వేసిన బొమ్మలు చూశారుగా. ఎంత బావున్నాయో కదూ. మీరు కూడా చక్కటి బొమ్మలు పంపితే ప్రచురిస్తాం.

అట్టమీది కథ

గీతావాణి



వానొచ్చే... వానొచ్చే... గొడుగు కోటు టోపీ రెడీ... రెడీ...

మండుటెండల్లో మండిపోయిన లోకాన్ని ఎప్పటిలాగే వర్షాలు చల్లబరుస్తున్నాయి. వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతాంగం ఉత్సాహంతో మేడిపట్టి విత్తుజల్లి సాగు చేస్తున్నారు. పట్టణాలలో రోజువారీ పనులకు పోయేవాళ్లకు ముసురు చిరాకే మరి. ఎండి బీటలువారిన నేలతల్లి ఎదపై కురిసిన వాన చినుక్కి పరవశించి వెదజల్లే మట్టివాసనకు రైతుకూలీల మనస్సు ఉప్పొంగుతోంది. వానొచ్చినా వరదొచ్చినా బయటకెళ్లకతప్పని ఉద్యోగులకు, వాహనదారులకు, విద్యార్థులకు ఈకాలంలో కొద్దిగా తిప్పలు తప్పవు. వాటి నుండి తప్పించుకునేందుకు గొడుగులు, రెయిన్‌సూట్, రెయిన్‌కోట్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రతిఒక్కరూ గొడుగులు, రెయిన్ కోట్లు, కనీసం నెత్తిమీద టోపీకోసం అన్వేషిస్తున్నారు. మనమూ చూద్దామా !!

ఏడాదికేడాదికి రుచులు అభిరుచులు మారిపోతున్నాయి. అన్ని వయస్సుల వారిని తృప్తి పరచేందుకు ఈ సంవత్సరం కొత్త వెరైటీలు, డిజైన్ల గొడుగులు, రెయిన్‌కోట్లు మార్కెట్లను ముంచెత్తున్నాయి. స్థానిక తయారీదారులతోపాటు ఇతరరాష్ట్రాలు, దేశాల నుండొచ్చిన రకాలు బజార్లో కనువిందు చేస్తున్నాయి. వెరైటీ కోరుకునేవారిని ఫ్యాన్సీ రెయిన్‌కోట్లు, గొడుగులు ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. వీటి ధరలు కూడా ఎవరి స్థాయికి తగ్గట్లు అందరికీ అందుబాటులో ఉండటంతో దుకాణాలన్నీ కిటకిటలాడుతున్నాయి. ఫుట్‌పాత్‌ల మీద నిలబడి తమ భుజాలనే షోకేసుల్లా మార్చి రకరకాల రెయిన్‌కోట్లు వేలాడేసుకుని అమ్మేవారు మధ్యతరగతి, పేదవారి తాహతుకు అందుబాటులో ఉన్న రకాలను తెస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా కొన్ని కంపెనీలు గొడుగులు తయారు చేయటంలోనే పేరుగాంచాయి. వీటిలో డక్‌బ్యాక్, వోల్ఫ్, ఎల్‌ఐసి కంపెనీలు ప్రసిద్ధికెక్కాయి. అమెరికా, చైనా, తదితర దేశాల నుండి గొడుగులు, రెయిన్‌కోట్లు దిగుమతి అవుతున్నాయి. ఇవే కాకుండా మనదేశంలో ముంబాయి, ఢిల్లీ, చెన్నై, కొల్‌కతా తదితర నగరాల్లోనూ గొడుగు తయారీ కంపెనీలున్నాయి. మహావీర్, జైన్ కంపెనీ ప్రముఖమైన గొడుగు తయారీ, ఎగుమతిదారులు.

వెరైటీ... వెరైటీ...

యువతను, పిల్లలను ఆకర్షించేందుకు బొమ్మలు, డిజైన్లతో తయారు చేసిన గొడుగులు మార్కెట్లోకొచ్చాయి. సీతాకోకచిలుకలు, పిల్లులు, బాతులు, సినిమా హీరోలు, క్రికెటర్ల

బొమ్మలతో తయారు చేసిన గొడుగులు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. ఇవేకాకుండా ఇటీవల నూతనంగా నాలుగు వైపులా సమానంగా ఉండే గొడుగులూ వచ్చాయండోయ్. ఇవి కొత్తదనం కోరుకునే యువతులను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. ఇంతకీ అసలు ఈ గొడుగు ఎప్పుడు ఉనికిలోకి వచ్చిందో తెలుసా !!

చరిత్ర, పురాణాలలో గొడుగు

నాలుగు వేల సంవత్సరాల క్రితమే జనం గొడుగును వినియోగించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి పురాతన ఆనవాళ్లను ఈజిప్ట్, అస్సీరియా, గ్రీస్, చైనాలో కనుగొన్నారు. అప్పట్లో గొడుగు ఓ అద్భుతమైన కళాకృతి. ఈజిప్ట్‌లో ఉన్న మత, ధనస్వామ్య వ్యవస్థలో గొడుగు ఒక విశిష్ట వస్తువుగా, హోదా, గొప్పతనానికి సూచికగా ఉండేదని తెలుస్తోంది. మొట్టమొదట దీన్ని సూర్యుడి వేడిమిని తట్టుకునేందుకు రక్షణగా మహిళల కోసం తయారు చేశారు. చైనా ప్రజలు మాత్రం వానబారి నుండి కాపాడుకునేందుకు మైనపుపూతగల గొడుగులను వినియోగించారు.

గొడుగును ఆంగ్లంలో 'అంబ్రెల్లా' అంటారు కదా. ఇది లాటిన్ పదమైన 'అంబ్రా' అనే పదం నుండి పుట్టింది. అంబ్రా అంటే నీడ అని అర్థం. అంబ్రా అనేపదం 16వ శతాబ్దంలో పశ్చిమ దేశాల్లో బాగా పాపులర్ అయ్యింది. ప్రత్యేకంగా ఎక్కువగా వానలు కురిసే ఉత్తర యూరోప్‌లో వాడుకలోకొచ్చింది. మొదట్లో గొడుగులను కేవలం మహిళలు మాత్రమే వినియోగించారు. పర్షియన్ ప్రయాణికుడు, రచయిత జాన్ హన్వే(1712-86) ఇంగ్లాండు వెళ్లేటప్పుడు దీనిని వినియోగించాడు. ఆంగ్లేయులకు దీని ఉపయోగాలు వివరించాడు. దీంతో పురుషుల్లో కూడా గొడుగుపై మక్కువ ఏర్పడింది. అప్పటి నుండి అందరూ గొడుగును వినియోగించారు.

మొట్టమొదటి గొడుగుల దుకాణం 'జేమ్స్ స్మిత్ అండ్ సన్స్' పేరుతో 1830 లో ప్రారంభమైంది. ఇది ఇంగ్లాండులోని లండన్ పట్టణంలో '53 న్యూ ఆక్స్‌ఫర్డ్ వీధి'లో ఏర్పాటైంది. తొలుత యూరప్‌లో గొడుగులను చెక్కతో తయారు చేసేవారు. దీనిని ఆయిల్ పేపర్‌తో కప్పేవారు. గొడుగులకు మార్కెట్ పెరిగిన తరువాత వాటికి గట్టి హ్యాండిల్‌ను పెట్టి పట్టుకునేందుకు వీలుగా తయారు చేశారు. ఇవి ఇంకా బాగా ప్రాచుర్యంలోకొచ్చాయి. 1852లో శామ్యూల్ ఫాక్స్ స్టీల్ నాడాలతో గొడుగులను తయారుచేశాడు. ఇతను ఇంగ్లీష్ స్టీల్ కంపెనీకి యజమాని. స్టీలుతో చేసిన గొడుగులు చెక్కగొడుగుల కంటే తేలిగ్గా, చూసేందుకు అందంగా ఉండటంతో విస్తృతంగా వాడుకలోకొచ్చాయి. మొట్టమొదటి సారిగా ప్రపంచానికి స్టీల్‌తో తయారు చేసిన గొడుగులను పరిచయం చేసిన వ్యక్తి ఫాక్సే. తదనంతర కాలంలో అధునాతనమైన గొడుగులు మార్కెట్లోకి రావడంతో ఫాక్స్ తయారు చేసిన గొడుగులూ కనుమరుగై ఇంకా అద్భుతమైన గొడుగులు ప్రపంచాన్ని కప్పేశాయి.

మహిళలను వాననుండి కాపాడేందుకు గొడుగును తయారు చేశారని 1708లో ఒక చరిత్రకారుడు పేర్కొన్నాడు. 1720లో ఫిలిప్స్ అనే చరిత్రకారుడు మాత్రం మహిళలు ఎండవేడిమి నుండి కాపాడుకునేందుకు గొడుగును ఉపయోగించుకున్నారని చెప్పాడు.. ఒకానొక సమయంలో నియంతలు తమ గుర్తుగా గొడుగులు ఉపయోగించినట్లు చరిత్రకారులు తెలుపుతున్నారు. మొదట్లో మహిళలువాడే గొడుగును ఆసియా, ఆఫ్రికాలో చాలా తక్కువగానే ఉపయోగించారు. రోమ్‌లోనూ ఉపయోగించినట్లు చరిత్ర ఆనవాళ్లున్నాయి.

భారతీయ పురాణసాహిత్యంలో కూడా గొడుగుకి ఒక స్థానం ఉంది. శ్రీ మహావిష్ణువు వామనావతారాన్ని గొడుగు లేకుండా ఊహించలేం. వినాయక చవితి పండుగనాడు వినాయకుడి మట్టిబొమ్మ, రంగురంగు కాగితాల గొడుగు తెలిసిందే. హిందూ వివాహ రీతిలో ఉపనయనం, స్నాతకంలో కాశీకి పోతానంటూ వెళ్లే పెళ్ళికొడుకును బావమరిది చేత 'వద్దండి బావగారూ మా అక్కనిచ్చి పెళ్లి చేస్తాను, గృహస్థు ధర్మంలోకి రండి' అని బతిమాలే సీనులో ఈ గొడుగు తప్పనిసరి.

రెయిన్‌కోట్లు, రెయిన్‌సూట్లు

వర్షంలో గొడుగులు ఎంత అవసరమో రెయిన్ సూట్లు, కోట్లు కూడా అంతే అవసరం. ముఖ్యంగా ఉద్యోగస్తులకు, ద్విచక్ర వాహనాలు నడిపే వారికి వీటివల్ల కలిగే సౌకర్యం చెప్పనలవి గాదు. వర్షాలు మొదలైన దగ్గర నుండి ద్విచక్ర వాహనాదారులు రెయిన్‌సూట్లు, కోట్లను కొనుక్కొని వారి వాహనల్లో భద్రపరుచుకుంటారు. వీటిల్లోనూ రెయిన్ జాకెట్లను



ఎక్కువమంది ఇష్టంగా కొనుక్కుంటున్నారు. ఇవి వర్షాకాలంతోపాటు, చలికాలంలోనూ ఉపయోగంగా ఉంటాయి. అంటే రెండువిధాలా ఉపయోగించు కోవచ్చున్నమాట. ఫుల్‌సైజ్‌జాకెట్స్, సింగిల్‌జాకెట్స్, పారాచూట్‌క్లాత్ జాకెట్స్, అంబ్రెల్లాక్లాత్ జాకెట్స్, ప్లాస్టిక్‌క్లాత్ జాకెట్స్, ఎల్‌టి జాకెట్స్, లెదర్‌జాకెట్స్, షారూఖ్‌ఖాన్ జాకెట్స్ ఇలా అనేక వెరైటీలు. వీటిలో షారుఖ్‌ఖాన్ జాకెట్లు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. ఇవి చూడటానికి వెరైటీగా ఉంటాయి. వీటిల్లో టూ ఇన్‌వన్ జాకెట్లు హైదరాబాద్‌లోని కోఠి, అబిడ్స్‌లలో అయితే 340 రూపాయల నుండి 450 రూపాయల వరకు ఉన్నాయి. సింగిల్ జాకెట్లు వంద రూపాయల నుండి అందుబాటులో ఉన్నాయి. రెయిన్‌సూట్లు 150 రూపాయల నుండి లభిస్తున్నాయి. వీటిని ప్రధానంగా టిబెట్, నేపాల్, ముంబాయి, ఢిల్లీ నుండి దిగుమతి చేసుకుంటారు. హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లోనూ వీటిని తయారు చేస్తుంటారు. లెదర్ జాకెట్లుమాత్రం కొద్దిగా ధర ఎక్కువగానే ఉంటాయి. అంటే 450 రూపాయల నుండి ఆపైన అన్నమాట.



రెయిన్‌కోట్లు, సూట్లు వేసుకోవడానికి షర్టుల్లాగే ఉంటాయి. మహిళలకూ సౌకర్యంగా ఉంటాయి. అంతేకాదండోయ్. వీటిల్లోనూ అంబ్రెల్లా క్లాత్‌తో చేసిన రెయిన్‌సూట్లు రంగులు, రంగులుగా అందంగా ఉండటమే కాకుండా ఎంతో సౌకర్యంగా ఉన్నాయి. పారాచూట్‌క్లాత్ జాకెట్లు యువకులకు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. ఉలెన్‌తో తయారు చేసిన జాకెట్లయితే చలినుండి కాపాడటమే కాకుండా యువతులకు ఆకర్షణగా ఉన్నాయి.

రెయిన్‌క్యాప్స్

వర్షాకాలంలో గొడుగులతో పాటు రెయిన్‌క్యాప్స్ కూడా బాగా ఉపయోగపడతాయి. ఇవి పూర్తిగా కాకపోయినా చిన్నపాటి వర్షంలో తలతడవకుండా ఉండేందుకు మాత్రమే పనికొస్తాయి. పనికి ఆటంకం కలిగించని వీటిని రిక్షా కార్మికులు, ఇతరులు, గొడుగులను, కోట్లను మోయటానికి అవకాశం, ఇష్టం లేని విద్యార్థులు, యువకులు ఎక్కువగా ఈ క్యాప్స్‌ను ఉపయోగిస్తుంటారు. ఇవి అన్ని ఊళ్ళలో దొరుకుతాయి. వీటి విలువ ఐదు నుండి 20 రూపాయల వరకు ఉంటుంది. ఇటీవలకాలంలో ఒక్కసారి ఉపయోగించి పారేసే క్యాప్‌లు కూడా వచ్చాయి. మూడు రూపాయలకే ఇవి దుకాణాల్లోనూ రోడ్లపైనా అన్ని చోట్లా లభ్యమవుతున్నాయి. ఇతర రకాలు 20 రూపాయలు మొదలుకొని 145 రూపాయల వరకు ఉన్నాయి.

✤

నేపాలీ రెయిన్‌కోట్లు

వర్షాకాలం మొదలయ్యిందంటే గుర్తుకొచ్చేది ప్రధానంగా నేపాలి రెయిన్‌కోట్లే. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఛాదర్‌ఘాట్, మెహిదీపట్నం, పుత్లీబౌలి, చార్మినార్, లంగర్‌హౌజ్ ప్రాంతాల్లో ఈ దుకాణాలు వెలుస్తాయి. ఇక్కడ అన్ని రకాల రెయిన్‌కోట్లు, సూట్లతోపాటు బేబీ స్వెటర్లు, బేబీ క్యాప్‌లూ దొరుకుతాయి. ఈ దుకాణాల్లో దొరకని వస్తువంటూ ఉండదు. ఈ దుకాణాలను ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తారు. విజయవాడ, గుంటూరు, విశాఖల్లోనూ ఇటువంటి దుకాణాలు ఏర్పాటు చేస్తారు. విజయవాడలో మాత్రం ఈ దుకాణాలు నవంబర్‌నెలలో ప్రారంభమవుతాయి. ఈ దుకాణాల్లో ఎక్కువ రేటు చెప్పినా బేరమాడితేమాత్రం సగానికి సగం తక్కువగా ఇస్తారు. సరుకులను టిబెట్ నుండి దిగుమతి చేసుకుంటారు. అమ్మేందుకు కూడా టిబెట్‌వారినే ఏర్పాటు చేస్తారు. అంటే వారు ఇక్కడకొచ్చి సుమారు ఏడెనిమిది నెలలపాటు ఈ వ్యాపారం నిర్వహిస్తారు. ఈ దుకాణాల్లో అమ్మేవారందరూ సొంతదారులు కాదు. పెద్దపెద్ద వ్యాపారులు దిగుమతి చేసుకున్న వస్తువులను అమ్మించేందుకు మాత్రమే టిబెట్ వాసులను తీసుకొస్తారు. మరికొందరు కర్నాటకలోని హుబ్లీ తదితర ప్రాంతాల నుండి అమ్మేవారిని తీసుకొస్తారు. వీరికి నెలవారీ జీతాలిస్తారు. 'చెప్పేటప్పుడు తామే సొంతదారులమని చెబుతాం, మాకప్పగించిన వస్తువులకు ఆరోజుకు ఎంత వ్యాపారం నిర్వహించాలో అంత చేసి డబ్బంతా సేటుకిస్తాం, ఎక్కువ చేస్తే కమిషన్ కూడా ఇస్తారు' అని హుబ్లీకి చెందిన సేల్స్‌మెన్ అల్తాఫ్ చెప్పారు.

ఆరోగ్యం

డా॥ ఆరవీటి రామయోగయ్య,
గుంటూరు.



కళ్లకు కాంతి విటమిన్ 'ఎ'

విటమిన్ ఎ లోపం వల్ల శరీరంలో ప్రధానంగా దెబ్బతినేవి కళ్ళు. తొలిదశలో కంటిలోని తెల్లగుడ్డు ఎండిపోయినట్లుంటుంది. నల్లగుడ్డు ప్రకాశం కోల్పోతుంది. నల్లగుడ్డు ద్వారా కాంతి కిరణాలు స్పష్టంగా రెటీనాకు పోవు. కళ్ళలో ఇసుక ఉన్నట్లు అనిపిస్తుంది. దీనితో కళ్ళు దురద పుట్టి రుద్దడం జరుగుతుంది. కళ్ళు ఎర్రబడతాయి. కాంతిని సరిగ్గా చూడలేము. తీవ్ర దశలో నల్లగుడ్డు పూర్తిగా క్షీణించి పోతుంది. దీనినే కెరటోమలేషియా అంటారు. ఈ దశలో పూర్తి అంధత్వం వచ్చినట్లు. కంటిలోని 'రొడోప్సిన్' అనే పదార్థం తగ్గడం వల్ల చిన్నారులలో 'రేచీకటి' వస్తుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్ అంచనాల ప్రకారం ఏటా ప్రపంచ వ్యాప్తంగా ఐదు లక్షల మంది చిన్నారులు విటమిన్ 'ఎ' లోపం వల్ల అంధత్వానికి గురవుతున్నారు. దాదాపు 23 కోట్ల మంది పిల్లలు విటమిన్ 'ఎ' లోపంతో వ్యాధి నిరోధక శక్తి కోల్పోయి వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. విటమిన్ 'ఎ' సమృద్ధిగా లభించిన పసివారి కంటే విటమిన్ – ఎ లోపం ఉన్న చిన్నారులలో వివిధ సమస్యలతో మరణించే అవకాశాలు 20 నుంచి 30 శాతం ఎక్కువ.

విటమిన్ – ఎ బీటా కెరోటీన్ అనే పదార్థం నుంచి లభిస్తుంది. ప్రకృతిలో దొరికే క్యారెట్, క్యాబేజీ, బొప్పాయి, మునగ, పచ్చని ఆకు కూరల్లో సమృద్ధిగా లభిస్తుంది. పశువుల నుంచి లభించే పాలు, వెన్న, మీగడ, గుడ్లు, చేపల్లో కూడా విటమిన్ – ఎ పుష్కలంగా లభిస్తుంది. మన శరీరంలోని చర్మాన్ని, వివిధ అవయవాలలో ఉండే 'మ్యూకస్ మెంబ్రేన్' అనే పలుచని పొరను రక్షించి కాపాడుతుంది. విటమిన్ – ఎ లోపం వల్ల శరీరంలో ప్రధానంగా దెబ్బతినేవి కళ్ళు. తొలిదశలో కంటిలోని తెల్లగుడ్డు ఎండిపోయినట్లుంటుంది. నల్లగుడ్డు ప్రకాశం కోల్పోతుంది. నల్లగుడ్డు ద్వారా కాంతి కిరణాలు స్పష్టంగా రెటీనాకు పోవు. కళ్ళలో ఇసుక ఉన్నట్లు అనిపిస్తుంది. దీనితో కళ్ళు దురద పుట్టి రుద్దడం జరుగుతుంది. కళ్ళు ఎర్రబడతాయి. కాంతిని సరిగ్గా చూడలేము. తీవ్ర దశలో నల్లగుడ్డు పూర్తిగా క్షీణించి పోతుంది. దీనినే కెరటోమలేషియా అంటారు. ఈ దశలో పూర్తి అంధత్వం వచ్చినట్లు. కంటిలోని 'రొడోప్సిన్' అనే పదార్థం తగ్గడం వల్ల చిన్నారులలో 'రేచీకటి' వస్తుంది.

కొందరు పిల్లల్లో మోచేతుల వద్ద, మోకాళ్ళ వద్ద చర్మం మందమై బుడిపెలు, బుడిపెలుగా తయారవుతుంది. దీనినే 'ఫ్రీనోడెర్మా' అంటారు. విటమిన్ 'ఎ' లోపం ఉన్న చిన్నారులలో గాయాలు తొందరగా మానవు. దంతాలు రావడంలో కూడా లోపాలుంటాయి.

ప్రతి చిన్నారికి సంవత్సరం లోపు వయస్సులో రోజూ వెయ్యి అంతర్జాతీయ యూనిట్ల విటమిన్ – ఎ అవసరమవుతుంది. స్కూలుకు పోయే వయస్సు వచ్చేటప్పటికి రోజుకు ఐదు వేల అంతర్జాతీయ యూనిట్ల విటమిన్ – ఎ అవసరమవుతుంది. చిన్నారులలో విటమిన్ – ఎ లోపాన్ని సులభంగా నిరోధించవచ్చు. వారికి బాగా ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, పాలు ఇస్తే ఈ సమస్య రాదు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ప్రభుత్వం వారు చిన్నారులకు శక్తివంతమైన విటమిన్ – ఎ ద్రవం పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది నెలల వయస్సు పూర్తి అయిన చిన్నారులకు తట్టు, టీకాతో పాటు విటమిన్ – ఎ ద్రవం నోటి ద్వారా ఒక్కొక్కరికి ఒక మిల్లీ లీటరు ఇస్తారు. ఒకటిన్నర సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత ఇచ్చే పోలియో, డిపిటి, బూస్టర్ టీకాలతో పాటు రెండు లక్షల యూనిట్ల విటమిన్ – ఎ ద్రవం ఇస్తారు. ఆ తర్వాత మూడు సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే వరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రెండు లక్షల అంతర్జాతీయ యూనిట్ల విటమిన్ – ఎ ద్రవం ఇస్తారు. ఈ విధంగా చిన్నారులలో విటమిన్ – ఎ లోపం పూర్తిగా నిరోధించవచ్చు.

కొందరు అమ్మలు తమ చిన్నారులు బాగా ఉండాలనే కోర్కెతో విటమిన్ – ఎ మందులు రెగ్యులర్‌గా ఇస్తుంటారు. ఇది ప్రమాదకరం. ఆహారం ద్వారా విటమిన్ – ఎ పొందితే ప్రమాదముండదు. కానీ మందుల ద్వారా విటమిన్ – ఎ అవసరానికి మించి తీసుకుంటే హైపర్ విటమికోసిస్ – ఎ అనే జబ్బు వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన చిన్నారులు తలనొప్పి, వాంతులు, చర్మం ఊడిపోవడం, వెంట్రుకలు ఊడిపోవడం, పెదవులు చీలడంలాంటి సమస్యలకు గురవుతున్నారు. విటమిన్ – ఎ లోపమున్నప్పుడు మందులను వైద్య పర్యవేక్షణలోనే తీసుకుంటే మంచిది.

*

కథ

అతనికి అవార్డు-ఆమెకు...

పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ

"రాజూ అంతదూరవెళ్లి ఉద్యోగం చేయడం రిస్కు కదా? మానేయగూడదూ?" ఉద్యోగమొచ్చిన కొత్తల్లో భర్త రవి అన్న మాటలు గుర్తొచ్చాయి సుశీలకు.

"వద్దండి! మీ ఒక్కరి జీతంతో ఇల్లు గడవడం కష్టం. కొద్దిరోజులు పనిచేసి బదిలీపై వచ్చేయనూ?" అంది తను.

అదే నిజమైతే ఎంత బాగుండేది. కానీ పరిస్థితి తారుమారయ్యింది. బదిలీ జరగక్కపోగా పనిచేసే గ్రామంలోనే కాపురం పెట్టాల్సి వచ్చింది.

" స్థానికంగా నివాసముండాలని ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. మన జిల్లా కలెక్టర్ దానినమలుచేస్తున్నారు. మీరందరూ పనిచేసే గ్రామాల్లోనే ఉండాలి. లేదా ఉంటున్నామని లెటర్లు రాసివ్వాలి." మండలంలోని టీచర్లందరికీ ఎంఇఒ సలహా ఇచ్చారు. చాలామంది అతని సలహాను పాటించారు. సుశీల అదే గ్రామంలో ఇల్లు చూసుకుంది. సామాన్లు సర్దుకుని బయలుదేరింది. అప్రయత్నంగా ఆమె కళ్లలో నీళ్లు చిప్పిల్లాయి.

సుశీల అరువులకు చుట్టుపక్కల వారు మూగారు. పోలీసులు సర్పంచిని అరెస్టు చేశారు. పేపర్ల ద్వారా విషయం తెలుసుకున్న అత్తమామలు సుశీలను ఇంటికి రానివ్వలేదు. భర్త ఆమె మొహమే చూడలేదు. తన తప్పేమీ లేకుండానే సుశీల దిక్కులేనిదయింది. టీచర్లే అండగా నిలబడ్డారు.

"భగవాన్! ఎందుకు నాకీ శిక్ష విధించావు?" అనుకుంది.

ఆలోచనల్లో ఉండగానే తీనార్ల రోడ్డులో బస్సాగింది. సుశీల లగేజీని దింపుకుంది. గ్రామంలోకెళ్లడానికి రెండు మూడు కిలోమీటర్లు నడవాలి. ఇప్పటికో ఇంకాస్సేపటికో వర్షం పడేట్లుంది. అటువేపు వెళ్లేవారెవరైనా వస్తారేమోనని ఎదురుచూస్తూ నిలుచుంది సుశీల. అరగంట తర్వాత సైకిలుపై వెళుతున్న కుర్రాళ్లు కనిపించారు. వారికి సామాన్లప్పగించి నడక మొదలుపెట్టింది. ఇల్లు చేరేసరికి తుంపర్లు మొదలయ్యాయి.

* * *

సాయంత్రమైంది.

సుశీల వాకిట్లో కూర్చొని ఏదో ఆలోచిస్తోంది.

స్కూటరాగిన శబ్దంరావడంతో ఉలిక్కిపడి అటువేపుచూసింది.

ఏవోకాగితాలు పట్టుకుని తనవేపే వస్తున్నాడు మండల రిసోర్స్ పర్సన్. అతనిచ్చిన ప్రొఫార్మా చూసి సుశీల నివ్వెరపోయింది. తాను అదే గ్రామంలో నివాసం ఉంటున్నట్లు లేఖ రాసి ఇంటి యజమాని, సర్పంచి, ఎంఇఒలతో సంతకాలు చేయించాలనుంది.

"ఇంతమందితో సంతకాలు పెట్టించాలా?" దిగాలుగా అడిగింది సుశీల.

"తప్పదమ్మా! కలెక్టర్‌గారి ఆర్డర్లు" అంటూ ఎమ్మార్వో వెళ్లిపోయాడు. వివరాలన్నీ నింపి ఇంటి యజమానురాలి సంతకం కోసం వెళ్లింది.

"సంతకం రాదు... వేలిముద్రేస్తా. తర్వాతే గొడవొచ్చినా నీదే పూచీ... అర్థమైందా పంతులమ్మా..?" అంది.

"మరేం పర్వాలేదండీ. నేను మీ ఇంట్లో అద్దెకున్నట్లే దీన్లో రాసుంది. ఏమీ అయిపోదు" సమాధాన పరిచింది.

ఓనరమ్మ వేలిముద్రేసింది. తర్వాత పక్క ఊరిలో ఉన్న సర్పంచి ఇంటికెళ్లింది.

తలుపు తీయగానే గుప్పున సారావాసన వచ్చింది. సుశీలనుచూడగానే అతని కళ్లు విప్పారాయి.

"రా...లోపలికి.." అన్నాడు మర్యాద లేకుండా.

"సంతకం కావాలి" అంది సుశీల కదలకుండా.

"రేపు తీనార్లలో పనుంది. వస్తాను... అప్పుడు పెడతాను...నువ్వు అక్కడే ఉంటున్నావు కదా? ఇప్పుడు కాదు... వెళ్లు..." కూడబలుక్కున్నట్లు ఒక్కోమాట ముద్దగా వచ్చింది.

"సరే" అని వెనుదిరిగింది సుశీల. ఒక్కసారిగా ఆమెకు ఏడుపు తన్నుకొచ్చింది. పనిచేసే చోటే నివాసముంటే విద్యాప్రమాణాలెలా పెరుగుతాయో ఆమెకర్థం కాలేదు. టీచర్లంతా కలిసి ఉత్తర్వులను రద్దుచేయాలని కోరారు. ఈ విషయం తప్ప ఏంచెప్పినా వింటానని కలెక్టర్ వితండవాదం చేశారు. వికలాంగులకు, వితంతువులకు మినహాయింపిస్తామని ప్రకటించారు. సమయాన్ని పాటిస్తున్నారో లేదో చూడాలి కాని అష్టకష్టాలుపడుతూ పనిచేసే చోటే నివాసముంటే విద్యాప్రమాణాలెలాపెరుగుతాయో సుశీలకెంత ఆలోచించినా అర్థం కాలేదు.

* * *

అది ఆదివారం.

సెలవురోజైనా సుశీల ఇంటికెళ్లలేదు. ఉదయం నుంచి సర్పంచ్ కోసమే ఎదురుచూస్తూ కూర్చుంది.

చీకటి పడిన తర్వాత సర్పంచ్ వచ్చాడు. అతనితో పాటు మద్యం వాసనా వచ్చింది. సుశీల భయపడిపోయింది. సమయానికి ఇంటి ఓనరూ లేదు.

"సంతకం చేయవలసిన కాగితం స్కూల్లో ఉండిపోయింది. రేపు ఉదయం నేనే వస్తాను" అని అంది.

"పర్వాలేదు. సంతకానికే వచ్చాను" అంటూ గబుక్కున ఇంటిలో దూరిపోయి, తలుపుకు గడియపెట్టాడు సర్పంచ్. సుశీలకు నోటి మాట రాలేదు.

అరగంట తర్వాత సర్పంచి తాపీగా తలుపు తీసుకుని, ఎదురుగా ఉన్న రచ్చబండపై కూర్చున్నారు. చిరిగిపోయిన బట్టలతో, చచ్చిపోయిన మనసుతో సుశీల కుమిలి కుమిలి ఏడ్చింది. సుశీల అరుపులకు చుట్టుపక్కల వారు మూగారు. పోలీసులు సర్పంచిని అరెస్టు చేశారు. పేపర్ల ద్వారా విషయం తెలుసుకున్న అత్తమామలు సుశీలను ఇంటికి రానివ్వలేదు. భర్త ఆమె మొహమే చూడలేదు. తన తప్పేమీ లేకుండానే సుశీల దిక్కులేనిదయింది. టీచర్లే అండగా నిలబడ్డారు. ఉద్యోగం మానేస్తే బతకడం కష్టమనుకుంది. గుండెదిటవు చేసుకుంది.

సర్పంచికి శిక్ష పడుతుందో లేదో కానీ ఏ జిల్లాలోనూ అమలుకాని "స్థానిక నివాసం" ఉత్తర్వులు అమలు చేసినందుకు ఆ జిల్లా కలెక్టర్‌కు అవార్డు బహుకరించింది.

*

పప్పెట్ ఇంటర్వ్యూ

శాంతి శ్రీ

"మన స్వర్ణాంధ్రప్రదేశ్ ఎలా ఉందోయ్"

కామేశాన్ని ప్రశ్నించిన చంద్రబాబు

భేతాళుణ్ని మోసీమోసీ విక్రమార్కుడికి భుజం బాగా నెప్పెట్టింది. కాసేపు అలసట తీర్చుకోడానికని భేతాళ్లని దించి చెట్టుకింద జారగిలపడ్డాడు విక్రమార్కుడు. ఇదే అదనుగా భేతాళుడు రాజా నువ్వు బాగా అలసిపోయినట్లున్నావు. కాసేపు విశ్రాంతి తీసుకో. నేనలా వెళ్లి భూవిహారం చేసివస్తాను...అంటూ తుర్రుమన్నాడు. అలా...అలా... హైదరాబాద్ జూబ్లీహిల్స్ మీదుగా వెళుతుండగా ఓ బిల్డింగ్‌పై పసుపురంగు జెండా ఎగురుతూ కనిపించింది. ఆ బిల్డింగులో ఏదో మీటింగు జరుగుతోంది. అహో రాజదర్బారు కాబోలు ఇక్కడ కాసేపు ఆగి కలియుగమందు రాజకీయాలెలా ఉన్నాయో తిలకించెదననుకుంటూ ఆ రాజప్రాసాదంలోకి వాయురూపంలో జొరబడ్డాడు భేతాళుడు. సరిగ్గా ఆ సమయంలో గోధుమబంగారు వర్ణంలో తెల్లచొక్కా, ప్యాంటు వేసుకొని పెరిగీ పెరగని తెల్లగడ్డంతో ఓ వ్యక్తి ప్రవేశించాడు. సమస్తే అన్నా...అంటూ ఆయన్ను ఓ వందిమాగధుడు అనుసరించాడు. ఇంతలో ఆయన దృష్టి దూరంగా వస్తున్న కామేశం మీద పడింది. కామేశం ఓ పత్రికా విలేకరి. రాజకీయబీట్. అందుకే అక్కడే తిష్టవేసి ఉంటాడు ఎప్పుడూ. ఇన్‌సైడ్ స్టోరీల కోసమేమో... అటూఇటూ పచార్లు చేస్తున్నాడు. ఈ పూటకు మేత పెట్లేవాళ్లు ఎవరు దొరుకుతారా అని వెతుకులాడుతున్నాడు. ఇంతలో చంద్రబాబు ఆయన్ను చూశాడు. ఆయన కంట్లో పడ్డాక మీడియా మనుషులు తప్పించుకోవడం అంత సులభమా? రావోయ్ "కామేశం చాల రోజులైంది. నిన్ను చూసి. ఏంటి విషయాలు" అంటూ కబుర్లలోకి దించాడు. సరిగ్గా ఆ సమయంలోనే భేతాళుడి దృష్టి చంద్రబాబుపై పడింది. ఇంకేం కాసేపు అయనలోకి పరకాయ ప్రవేశం చేద్దామనుకున్నాడు. అంతే చటుక్కున దూరేశాడు. ఇక మన కామేశంతో ఇంటర్వ్యూ ఎలా సాగిందో చూడండి. (మామూలుగా రాజకీయనాయకుల్ని విలేకరి ఇంటర్వ్యూ చేస్తాడు. కాని ఇక్కడ చంద్రబాబే విలేకరితో ఇంటర్వ్యూ మొదలెట్టాడు. ఎంతన్నా మీడియా మేనేజర్ కదా. తన ఇంటర్వ్యూ తీసుకొని పేపర్లో వేయాలని దానర్థం. రివర్స్‌గేరన్నమాట)

చంద్రబాబు: కామేశం. ఎలా ఉంది మన స్వర్ణాంధ్రప్రదేశ్?

కామేశం: (అయ్ బాబోయ్! ఈయనకు పిచ్చి ముదిరింది) మీ స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా సుభిక్షింగానే ఉన్నారు ప్రభూ!

బాబు: అయితే ప్రజలు నన్నెందుకు ఓడించారంటావ్?

కామేశం: (ఓహో తను ఓడిపోయిన విషయం ఇప్పటికి గుర్తుకొచ్చిందన్నమాట) అమ్మమ్మో ఎంతమాట? ప్రజలు మిమ్మల్ని ఓడించారా? మీరే ప్రజల్ని ఓడించారు మహాప్రభో!(ఇలా చెపితే గానీ ఊరుకోడు)

బాబు: (తన గొప్పతనానికి తానే ఉబ్బిపోతూ) ఊరుకోవయ్యా సత్యం. నీదంతా వేళాకోళం. రాజకీయాల్లో పాలకులెప్పుడూ ప్రజల్ని ఓడిస్తూనే ఉంటారు. అదే చరిత్ర.

కామేశం: అవునవును. కాకుంటే మీ రాజకీయాలను ఆ పాడు జనమే అర్థం చేసుకోలేదు. నిజానికి మీ అంతటి వాడు అసలు ఈ దేశానికే ప్రధాని కావాలి సార్.

బాబు: భలే చెప్పావోయ్. నీలాగే అందరూ ఆలోచిస్తే దేశం ఎప్పుడో బాగుపడేది.

కామేశం: అవునుసార్ జనం గొర్రెలు. మీ గొప్పతనం ఎలా తెలుస్తుంది చెప్పండి?!

బాబు: అందుకేగా ఇప్పుడనుభవిస్తున్నారు? నేనప్పుడే చెప్పా. ఉచిత విద్యుత్ అంటూ చంకలు గుద్దుకొని ఓటేస్తున్నారు. ఆఖరికి ఆ తీగెల మీద బట్టలారేసుకోవాల్సిందేనని. ఇప్పుడు చూశావా ఏం జరుగుతోందో?

కామేశం: అవును సార్ ఈ మధ్య తీగలు పట్టుకొని నలుగురు రైతులు చచ్చిపోయారు

బాబు: ఆ......ఇంకా తీగల్లో కరెంటు వస్తుందా? అకటక్కటా....ఏమి వైపరీత్యమూ...?

కామేశం: అవును సార్. కలికాలం. లేకుంటే మీలాంటి మంచోళ్లను ఓడించిన తర్వాత కూడా రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయంటే, కరెంటు తీగల్లో ప్రవహిస్తున్నదంటే ఏమనుకోవాలి?

బాబు: అదే విచిత్రమోయ్. నేనెన్ని ఘనకార్యాలు చేశానో నీకూ తెలుసుగా. నా పలుకుబడిని బట్టేగదా ఇన్ని అప్పులు తేగలిగింది. ఇందులో నా రికార్డును బద్దలు కొట్టగలిగినవారెవరైనా ఉన్నారా చెప్పు. ప్రపంచబ్యాంకు అంతటివాళ్లు ఎగబడి అప్పులిచ్చారు. అయినా నన్నెందుకు ఆడిపోసుకుంటున్నారు వీళ్లు. ఈ కాంగ్రెసోళ్లకు అప్పు కూడా పుట్టదు తెలుసా? అప్పుల్లేని సంసారం వీళ్లెలా చేస్తారో నేనూ చూస్తాను?

కామేశం: అందుకేగదా సార్. చంద్రబాబు శరణం నాస్తి అంటూ వీళ్లూ బొచ్చె పట్టుకొని మీ స్టయిల్లోనే ప్రపంచబ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు.

బాబు: అదేనోయ్ విక్రమార్క...(అనబోయి కాదుకాదు) చంద్రబాబు సింహాసనం మహత్యం. ఎవరైనా అదే చేయాలి. అయినా ఈ ఘోరాన్ని నేను సహించను గాక సహించను?

కామేశం: అదేంది సార్. మీరు చేసిన పనేగా వైయస్ చేస్తున్నది. మరల విమర్శిస్తున్నారెందుకు?

బాబు: ప్రపంచబ్యాంకు ముద్దుబిడ్డలం మేముండగా...అప్పులు తేవడానికి...వాళ్లెవరయ్యా? మేం చేయాల్సిన పనులు కాపీ కొట్టడానికి వాళ్లెవరయ్యా? అందుకే వ్యతిరేకిస్తున్నాం. మాకు తప్ప అప్పు తెచ్చే హక్కు వాళ్లకు లేదుగాక లేదు....మరొకరు ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడాన్ని సహించనుగాక సహించను.

కామేశం: అబ్బా...అబ్బా...మీ బుర్రే బుర్ర సార్. మీ తదనంతరం ఆ బుర్రను సాలార్‌జంగ్ మ్యూజియంకు రాసివ్వండి సార్. ముందు తరాలవారికి ఉపయోగపడుతుంది

బాబు: పోవయ్యా...నువ్వు మరీ మునగచెట్టు ఎక్కిస్తున్నావ్. అయినా పోయి ఆ ఎర్రచొక్కా వాళ్లకు చెప్పు... నేను చాల మారిపోయానని.

కామేశం: వాళ్లకు చెపుతాను సరే జనం నమ్మొద్దా?!

బాబు: నేనంటే అంత భయమెందుకయ్యా జనానికి? నేనేమన్నా రాక్షసుణ్నా?

కామేశం: వాళ్లు ఎలా ఉంటారో నాకు తెలియదు సార్. జనం మాత్రం కలలో కూడా మిమ్మల్నే తలచుకుంటున్నారు. వై యస్ ఏదన్నా తప్పు చేసినా మీతోనే పోల్చి చెప్పుకుంటున్నారు. కావాలంటే ఐమాక్స్‌లో చూడండి.

బాబు: అంతగొప్ప పని నేనేం చేశానయ్యా....

కామేశం: అమ్మమ్మా అంత మాటనకండి సార్. మీ ఘనకార్యాలు ఒక్కటా..రెండా...లెక్కకు మిక్కిలి ఉన్నాయి....

బాబు: నువ్వు మరీ పొగుడుతున్నావోయ్... (మొహపడిపోతున్నట్లుగా ఫోజొకటి పెట్టాడు)

కామేశం: (ఓరి నీ దుంపతెగ. నా తిట్లు కూడా నీకు పొగడ్తల కింద వినపడుతున్నాయా? ఇక నువ్వు బాగుపడవ్...అని మనస్సులో అనుకుంటూనే) లేదు సార్ ఉన్నదున్నట్లు చెప్తున్నాను.

బాబు: నా దగ్గర దాచకోయ్. నాకంతా తెలుసు. నీ మనస్సులో ఏమనుకుంటున్నావో వింటూనే ఉన్నా...

కామేశం: (నేనేమనుకుంటుందీ ఇతనికెలా తెలిసిందబ్బా... అని ఆశ్చర్యపోతూ) నిజంసార్. మీతోడు మీ గురించి మంచిగానే అనుకుంటున్నా.

బాబు: నేనూ నీ లాగే జనానికి ఇలాగే దొంగ ప్రామిస్‌లు చేసీ...చేసీ... లోకువైపోయానోయ్.

కామేశం: (ఇతనికి ఇంతపచ్చి నిజం ఎలా తెలిసిందబ్బా అనుకున్నాడు) భలే జోకులేస్తున్నారు సార్. మీరు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధిస్తారని జనం ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నారు

బాబు: అంత తెలివితక్కువోడు ఎవడోయ్ ఈరోజుల్లో కూడా.

కామేశం: ఎందుకు లేరు సార్. నాలాంటి అమాయకులెందరో ఉన్నారీదేశంలో...

బాబు: అదేనోయ్ నా ధీమా కూడా. ఈసారి ఎలక్షన్లో నాదే విజయం(అంటూ చేతి రెండు వేళ్లూ పైకి లేపాడు)

కామేశం: (చంద్రబాబువి కాదు మా పాలిట యముడివి అనుకుంటూనే పైకి నవ్వుతూ...) చివరగా ఒక ప్రశ్న సార్. మీకు ఎవర్ని చూసినా మనిషి నిచ్చెనలాగా కనిపిస్తాడంటారు నిజమేనా?

బాబు: సరిగ్గా కనిపెట్టావోయ్. ఎవరిని ఎలా ఉపయోగించుకోవాలో అలా ఉపయోగించుకోవాలి. అదే రాజకీయమంటే.

కామేశం: (అమ్మో కాసేపు ఇక్కడే ఉంటే నిజంగా నా మీద కూడా ఎక్కేస్తాడేమో...ఎందుకైనా మంచిది ఇక్కడ నుండి తొందరగా బయటపడాలి...) సార్ అర్జంటు అసైన్‌మెంటుంది. ఇక వస్తా...మీ ఇంటర్వ్యూ ఈరోజే ప్రచురిస్తా...టాటా..బై..బై...

(ఇంతలో విక్రమార్క మహారాజు గుర్తుకు వచ్చి భేతాళుడు కూడా అక్కడ నుండి తుర్రుమన్నాడు)



తెంగ్లీష్

డా॥ జె.పి. వైద్య

పిట్టలాయన - డూడూ బసవన్న

రాజకీయాలు’ అంటే తీరికలేని ప్రపంచం...! లేచినప్పటినుంచి – పడుకునే దాకా ఆలోచన ...! ఎత్తులు...ఎత్తులకు పై ఎత్తులు...ఎవరిని ఎక్కడుంచాలి...! ఎవర్ని ఎత్తేయ్యాలి...? ఎవర్ని దించెయ్యాలి...? ఎవరివల్ల లాభం? ఎంత శాతం ? ఎవరివల్ల నష్టం ? ఎంత లోతు?

బుర్ర ‘కామేష్టి యజ్ఞం’ లా మాడిపోయినా...నిద్రలో ఉలిక్కి పడి లేచిచచ్చినా... తెల్లారి మళ్ళీ పేపర్లో తాటికాయలంత అక్షరాలతో మనం నోరెళ్ల పెట్టేలా వార్తలు...!మనకే తెలియన్ని మన గురించిన వార్తలు...అయినా ఇదో విచిత్రమైన దునియా...ఇందులో కాలుపెట్టిన వాడికి ఇంకో ‘దునియా’ చెప్పులు, బూట్లు అంతగా రుచించవు...ఇవే మహారుచికరంలే ! అర్ధమైందా ?” అని మంత్రి గారు చిన్న ‘బుల్లి బాల మంత్రి’ కి రాజకీయపు పాఠాలు నేర్పుతున్నారు...

తెల్లారితే సదరు మంత్రి గారు ‘విదేశియాత్ర’ కు చెక్కేయాలి...‘సో మెని లాభమ్స్ యూనో...! సమ్ నష్టమ్స్ ఆల్సో...! వాట్ లాభం...? ఫ్రీ ట్రావెల్... ఫ్రీ ఫుడ్... ఫ్రీ సైట్ సీయింగ్... సమ్ మీటింగ్స్... సెక్రటరి టెల్స్ ...ఆన్లైన్ యూ సైన్...! ఫైన్ ! యూ హ్యాపి...కంట్రిహ్యాపి...పిపుల్ ఆర్ హ్యాపి...అపోజిషన్ నాట్ హ్యాపి...” ఇంత ఇంగ్లీషొచ్చినా ఫర్లేదయ్యా...బ్రహ్మాండంగా లాగించేయచ్చు...ఆఫ్టరాల్ ‘అంగుటాభాప్’ అప్పన్నలూ...చిప్పన్నలు రాజ్యమేలగా లేనిది వై యు వర్రీ...! సెక్రెట్రీలూ... ఆఫీసర్లు...ఉంటారు లేవోయ్...! ఒక్కటి జ్ఞాపకం ఉంచుకో బుచ్చయ్య ! ప్రెస్ మీట్‌లు...గ్రిస్‌మీట్లు...రిపోర్టులు...వాళ్లతో జాగ్రత్త...! ఏం లేదు నో వర్రీ...!

కల్లు మూసుకోని ఇష్ట దైవాన్ని తలుచుకో...!కల్లు తెరిచి మోహం మీద ఓ ‘పిచ్చి నవ్వు’ను వెలిగించుకో...!

అప్పుడప్పుడూ తల నిలువుగా... అడ్డంగా...ఊపేయ్...! పేపర్లో ఏదో వస్తుంది... ‘మీడియా మిస్ నోటింగు’ అని హాయిగా దులుపుకోవచ్చు...కాని! ఒక బ్రహ్మ సూత్రం మరిచిపోకు...మొహన ఎప్పుడూ వెలిగే బల్బు లాంటి నవ్వుండాలి... మన ప్రజలు...పిచ్చోళ్ళు...!ఎప్పటికన్నా ‘కొంప’లో బల్బు వెలగదా ? అని ఆశతో చూస్తూ ఉంటారు... అప్పటికే మళ్ళ ఎలెక్షన్లు వచ్చేస్తాయిలే...! సుదీర్ఘ భాష+నీతి బోధ చేసి సదరు మంత్రి గారు అలిసిపోయి ఫ్యాన్ కోసం బెల్లు మోగించారు...

ఫ్యాన్ రాలేదు కాని... సెక్రెటరిగారు లగెత్తుకు వచ్చాదు... కూల్‌డ్రింక్...! అర్జెంట్...! ఫుల్ టైర్...!అన్నారు మంత్రిగారు...విదేశి ప్రయాణం కదా...! ఇంగ్లీషు

ప్రాక్టీసు ఇలాగే సాగాలి... తప్పదు...సెక్రెటరీ గారు బుర్ర గోక్కొని ...

సార్...! బర్డ్ అండ్ బర్డ్ ఎండి గారితో అర్జంట్ మీటింగు ఉంది...టూరిజం గురించి అని అడిగారు...

మంత్రి గారికి పొల మారింది...చేతిలోని ‘కూల్‌డ్రింక్’ జారింది కిందికి...! ‘రెండు పిట్టలోడి మీటింగా...! విమానం ఎక్కాలని ఉబలాట పడిపోతే ఇప్పుడేం మీటింగు ? ఆc !!

“కేంద్రానికి మీరు మరీ మరీ వేడుకున్నారండి...! పింజారి గుట్ట మీద పర్యావరణ మీటింగూ...చిన్న లొద్ది చెరువులో చేపల పెంపకం...వందకోట్ల ప్రాజెక్టు...! మీ బామ్మరిది హోటలు ఇండస్ట్రి...”

మంత్రిగారు ‘టప టప’ నోసలు వాయించుకోని ... “వార్నీ ! మావోడి హోటలు కదా ? మర్చే పోయాను...! ఎట్టా ? ఇప్పుడు విదేశి ప్రయాణం పెట్టుకోని చచ్చా గదా ! నీ యవ్వ ! ఇప్పుడు వీడి హోటలు క్లోజయితే కొంపలంటుకుంటాయి...! వద్దురా అంటే అప్పుడు దేవుడి భూములు అని ఇరికాదు...సర్లే...! యూ డోంట్ వర్రీ...! ఈ రెండు పిట్టలోడు...? అదేనయ్యా...! ఇంగ్లీషు రాదేంటి నీకు...?అదే...! ఆ బర్డ్ అండ్ బర్డోడి మీటింగు మన బుచ్చయ్యతో పెట్టుకో... ఒక్క విషయం జ్ఞాపకం వుంచుకో ! బర్డాయన ఎంతైనా ఒర్రి చావని...మన బుచ్చిగాడు నోరు విప్పద్దు...తల వూపడం...నవ్వడం...! మిడియాతో పెద్ద చిక్కులు నాయనా...డేంజరస్ ! బుచ్చయ్యకు కీర్తన పాటలు, భజన పాటలు తప్ప ‘ఒక్క ఇంగ్లీషు ముక్క’ రాదు... పిట్టలాయన వచ్చేలోపల ‘ధ్యాంక్యు’ నేర్పు చాలు...! అవునా ? అవునూ... బయట ఏందీ లొల్లి...?

“అదే...సార్...! మీ విదేశి ప్రయాణం కదా...! మన వాళ్లు పూల హారాలు గట్రా తీసుకు వచ్చారు...”

మంత్రిగారు‘కూల్‌డ్రింకు’ పడేసి...మూతి తుడుచుకోని...ముసి ముసి నవ్వులతో భారి కాయాన్ని కదిలించాడు...ఇదో! ఆ పిట్టలోడు బుచ్చిగాడు భద్రం...! వస్తా...అని మెల్లగా చెప్పింది సెక్రెటరీకి తప్ప ఎవరికి వినిపించలేదు...మంత్రిగారా ! మజాకా మరి...!

ఫ్లాష్‌లైట్లు ‘జిగేల్’ ‘జిగేల్’ అని వెలిగిపోతున్నాయి...

బుచ్చయ్య గారినోరెండి పోయినా– మొహం నిండా ‘వెయ్యివాట్ల’ నవ్వు సందడి చేస్తూ వెలిగిపోతుంది...

రంయ్c రంయ్ మంటూ పెద్ద పడవంత కార్లు వచ్చి ‘స్స్‌స్స్‌స్స్..’ అంటూ ఆగాయి...

అరడుగుల పైన ఉన్న అతిపెద్ద భారీకాయం ‘టున్’ మంటూ అవలీలగా కదులుతూ మెట్లెక్కింది...

‘హౌడూయూడూ’ అని షేక్‌హ్యాండ్ ఇచ్చాడు...

బూరుగుదూది తలగడలో చేతులుంచినట్టు ఫీలయిపోయి ‘బుచ్చయ్య’ గారు... ‘స్టార్టింగ్ ట్రబుల్’ లో పడ్డారు...చిరుచెమటలు పట్టుకున్నాయి..

మనసులో అనుకున్నాడు...‘ఈ పిట్టలాయన డూడూ బసవన్న’ అంటున్నాడేమి అరే..! ఇప్పుడెలా?’

చార్మినార్ అంత ఎత్తుగా కన్పించిన ‘పిట్టలోడి’ ముందు ‘బజ్జీల బండి’లా ఊహించుకొని, అనవసరంగా చెమటలు తెచ్చుకున్నాడు ‘బుల్లి మంత్రి’ గారు

‘య్యా...! య్యా..! వుయి ఎస్పెక్ట్ ఎ వండర్‌ఫుల్ ఇండస్ట్రీ ఆఫ్ ఫిష్..’

నోరు కుట్టేసి పీక పిసికినట్టు పిట్టలాయన ఏం మాట్లాడాడో ఒక్కముక్క అర్థం కాలేదు...ఏం అన్నాడబ్బా పిస్..! పిచ్చా?...ఛీ..ఛీ..’ అయినా సరిగ్గా ఈ టైంకే సెక్రెట్రీ ఎక్కడ చచ్చాడూ? అని తీవ్రంగా ఆలోచించి...

‘ఓహో! పెద్దాయన బామ్మర్దికి పిచ్చా’ అని అడిగాడు కాబోలు – అని నిర్ధారించుకొని...టీవీ కెమెరాల వైపు విశాలంగా నవ్వి తల అడ్డం ఊపారు...

మిస్టర్ ‘బర్డ్ అండ్ బర్డ్’ యండి గారు ఖంగు తిన్నట్టు చూసి...మరోసారి భుజం నుంచి చెయ్యి ఊడి పడేలా షేక్ హ్యాండ్ చేస్తూ...

‘వెల్...! వుయ్ హూప్ ఎ లాట్ ఆఫ్ బెటర్ అండర్‌స్టాండింగ్ ఇన్ డెవెలపింగ్ ది ఇవో బాలెన్స్ ఇన్ ది పాండ్...’ అన్నారు కిందికి వంగి...

“అబ్బో! వంగి చెవుల్లో రహస్యాలా? అపోజిషన్ లీడర్ ‘పాండు’ గాడి గురించి ఇంత సీనా...” కచ్చితంగా ‘నో’ అని గట్టిగా ఊదర గొట్టేసి – తల అడ్డంగా ఊపుతూ టీవి కెమెరాల వైపు చూసి నవ్వారు ‘బుచ్చయ్య’ గారు...

మంత్రిగారు విమానంలో కూర్చుండి...‘ఏం లేదయ్యా..! మీడియాను చూసి నవ్వు..తల ఊపు...’ అని దివ్య బోధ చేస్తున్నట్టు తల్చుకొని మరీ హాయిగా అడ్డంగా తల ఊపసాగారు ‘బుల్లి మంత్రి’ గారు...!

“పింజారి గుట్ట మీద పర్యావరణమేమో కాని పిచ్చి మొక్కలు మొలిసాయి...చిన్న లొద్ది చెరువులో నీళ్లెప్పుడో ఆవిరై పోయాయి...“బాధ్యతారహితంగా ఏలుతున్న ప్రభుత్వం...” అన్న తాటికాయలంత అక్షరాల్లో ‘వార్త’ ఎలా వచ్చిందా అన్నది మటుకు ‘బుల్లిమంత్రి’ గారికి నేటికీ అర్థం కాలేదు.

ఓ ఊరి కథ

హేమలత

మేడారం

పచ్చని చెట్లూ...పక్షుల కిలకిలారావలూ...పరవళ్లు తొక్కే వాగులూ...కొండల మధ్యనుంచి సాగే సెలయేళ్లూ...ఓహ్ ఎంత అపురూప దృశ్యాలు. ఇదేదో సమ్మర్ స్పాట్‌లా ఉందనుకుంటున్నారా? కాదు. ఇది జనావాహానికి దూరంగా ఉన్న ఒక కీకారణ్యంలోని జాతర స్పాట్! దీనిపేరే మేడారం. ఇది వరంగల్ జిల్లా తాడ్వాయి మండలంలో ఉంది. ప్రకృతి అందాలను గుప్పెట్లో ఉంచుకుని... నాగరిక ప్రపంచానికి దూరంగా ఉంటూ...ఊరిస్తోంది కదూ? కానీ ప్రతి రెండు సంవత్సరాలకొకసారి మాఘ శుద్ధ పూర్ణిమ రాగానే ఈ కీకారణ్యం కాస్తా జానారణ్యంగా మారిపోతుంది. జనం తండోపతండాలుగా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికొస్తారు. వారి సంఖ్య దాదాపు 3.5 లక్షలు!. ఎందుకొస్తారు? ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఇక్కడ జరిగే సమ్మక్క సారక్క జాతర చూడడానికి. ఇంతపెద్ద ఎత్తున నిర్వహించే జాతరలు భారత దేశంలోనే అరుదు. అసలీప్రాంతానికింత ప్రాముఖ్యతెందుకు? తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఆలస్యమెందుకు చదవండి మరి.

అస్పష్టంగా వినిపించిన ఆ శబ్దానికి గోదావరీ తీరాన నడుస్తున్న కోయరాజు ఉలిక్కిపడ్డాడు. వడివడిగా ఆ వైపు అడుగులేశాడు. అక్కడ దృశ్యం చూసి అవాక్కయ్యాడు. గుక్కపట్టి ఏడుస్తోందో చిన్నారి. అతని హృదయం ద్రవించింది. పరుగున వెళ్లి పాపను ఎత్తుకున్నాడు. అసంకల్పితంగా ముద్దాడాడు. పాపకు సంబంధించిన వారెవరైనా ఉన్నారేమోనని చుట్టూ పరికించి చూశాడు. ఆ జాడే లేదు.

ఆమె దొరకడమే తన అదృష్టంగా భావించి ఇంటికి తీసుకొచ్చాడు. సమ్మక్క అని నామకరణం చేశాడు. అల్లారు ముద్దుగా పెంచాడు. సమ్మక్క చిన్నప్పటినుంచే అద్భుత శక్తులుండేవనీ. దాంతో అక్కడి ప్రజలామెను కొండదేవతగా కొలిచేవారనీ పురాణాలు చెబుతున్నాయి. సమ్మక్కకు యుక్తవయస్సు రాగానే పగిడిద్ద రాజుకిచ్చి వివాహం చేశాడు.

మేడారం ... వరంగల్ జిల్లా తాడ్వాయి మండలంలో ఉంది. ప్రకృతి అందాలను గుప్పెట్లో ఉంచుకుని... నాగరిక ప్రపంచానికి దూరంగా ఉంటూ...ఊరిస్తోంది కదూ? కానీ ప్రతి రెండు సంవత్సరాలకొకసారి మాఘ శుద్ధ పూర్ణిమ రాగానే ఈ కీకారణ్యం కాస్తా జానారణ్యంగా మారిపోతుంది. జనం తండోపతండాలుగా ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికొస్తారు.

ఇతను మేడారం అరణ్య ప్రాంతాన్ని పరిపాలించేవాడు. కాకతీయులకి సామంత రాజు. వీరికీ సారలమ్మ, నాతులమ్మ అనే కుమార్తెలు, జంపన్న అనే కుమారుడు కలిగారు. కాలం వేగంగా గడిచిపోతోంది.

కాలక్రమంలో రాజ్యాన్ని అనావృష్టి కబళించింది. పంటల్లేవు. చక్రవర్తికి పన్నుకట్టాల్సిన సమయం ఆసన్నమైంది. పగిడిద్ద రాజు పన్ను చెల్లించలేదు. దాంతో ప్రతాపరుద్రుడు ఆగ్రహించాడు. గిరిజన రాజు మీదకు తన సైన్యాన్ని పంపాడు. ఇరువురికీ మధ్య భీకరమైన యుద్ధం...కుమార్తెలిరువురూ వీరమరణం చెందాడు.పగిడిద్దరాజు ఓడిపోయాడు. పరాజయాన్ని సహించలేక కుమారుడు జంపన్న కత్తితో పొడుచుకుని, వాగులో పడి మృతి చెందాడు. ఈ వాగు "జంపన్న వాగు"గా ప్రసిద్ధికెక్కిందని ఆ వాగుకీ కథ చెప్పుకుంటారు.

చనిపోయిన వారందరినీ బతికించమని కోయసైన్యాలు సమ్మక్కను వేడుకున్నాయి. ఆమె ఒప్పుకోలేదు. స్వయంగా యుద్ధభూమికెళ్లింది. అక్కడ... వీరవిహారం చేస్తోంది. ఇంతలో...వెన్నులోంచి గుండెల్లోకి దిగిందో బాకు. వెనక్కి తిరిగి చూసింది. వికటాట్టహాసం చేస్తున్న ఒక కాకతీయ సైనికుడు. రక్తమెడుతున్న దేహంతో మేడారం ఈశాన్య దిశగా గుర్రాన్ని స్వారీ చేసింది. చిలకల గుట్టను సమీపించింది. అందరూ చూస్తుండగానే అంతర్ధానమైపోయింది. ఇప్పటికీ ఆమె అక్కడే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఆ నమ్మకంతోనే పూజారులు సమ్మక్కను ప్రతి జాతరకీ ఈ గుట్టనుంచి మేడారానికి తీసుకొస్తుంటారు.

మేడారం దాని పరిసరాల్లోని చిలకలగుట్ట, జంపన్నవాగు ఇలా పురాణకథలను చేర్చుకున్నాయి. ఈ కథ వెనుక గిరిజన తెగపై ఓ రాజు పన్నుల దండయాత్ర ఉందని తెలుస్తుంది. ఏమైతేనేం ఓ పురాణగాథ ఆ ప్రాంతాన్ని ఓ జాతరస్థలాన్ని చేసింది. ఆ పేరున లక్షలాదిమంది ప్రజలు ఒకే చోట గుమిగూడే సందర్భాన్ని కలుగజేస్తోంది. మేడారం వెనుక కనిపించని వీరోచితగాథ ఉంది.

☆

టర్నింగ్ పాయింట్

బనగానపల్లిలో బట్టలషాపు కెళ్లి...

పిడుగు సుబ్బారాయుడు

శాంతి రాముడు

అక్షరజ్ఞానంలేని కటిక దారిద్ర్యమనుభవించే ఓ కుటుంబంలో పుట్టిన వ్యక్తిని కదిలించిన ఓ సంఘటన ఆ మనిషి జీవితాన్నే మలుపుతిప్పింది. ఆయన్ను అంతర్జాతీయ స్థాయికి చేర్చింది. కేవలం పద్దెనిమిది సంవత్సరాల్లోనే ఆయన ఆలోచనలూ, ఆశయాలూ ఒక రెవెన్యూ డివిజన్‌స్థాయి కలిగిన ఒక పట్టణాన్ని విద్యాసంస్థల్లో అభివృద్ధి చెందిన పెద్ద నగరాల సరసన నిలిపాయి.

ఇదేదో చెబుతూఉంటే వినేందుకు మంచి విజయగాథ కాదు. విశ్వామిత్రుడిలా చేసిన ప్రతిసృష్టి అంతకంటే కాదు. కేవలం ఒక వ్యక్తి ఆలోచన. ఆశయ సాధన. కఠోర శ్రమ. ఆయన గురించి తెలుసుకోవాలనుంది కదూ.. పేరు శాంతిరాముడు. ఇంటిపేరు మిద్దె. పుట్టింది కర్నూలు జిల్లా బేతంచెర్ల మండలం గోర్మాన్‌కొండ గ్రామంలోని సాధారణ కుటుంబంలో. ఆ విద్యాసంస్థలు నెలకొల్పింది కర్నూలుజిల్లా నంద్యాలలో.

పట్టుదలే మార్గంగా...

తల్లిదండ్రులు లింగారెడ్డి, అక్కమ్మకు గల ఐదుగురు సంతానంలో చిట్టచివరి వాడు శాంతిరాముడు. ఫ్యాక్షన్ గొడవలకు వారి వంశంలోని ఇద్దరు బలయ్యారు. వందెకరాల భూమి ఫ్యాక్షన్ గొడవల్లో కరిగిపోయింది. చివరకు ఐదెకరాల మెట్టే ఆధారమైంది. కటిక దరిద్ర పరిస్థితుల్లో కోవెలకుంట్ల మండలంలోని రేవనూరులోని పేదవిద్యార్థుల హాస్టల్లో శాంతిరామున్ని చేర్చారు. ఏడాదికి ఒక జొన్నల బస్తా హాస్టల్‌కు ఇచ్చేవారు. టెన్త్‌లో పాఠశాలకు ఫస్టుగా నిలిచి తల్తిదండ్రులకు పేరు తెచ్చాడు. జిల్లా కేంద్రమైన కర్నూలులో ఇంటర్ పూర్తి చేసిన అనంతరమే మొదలైంది తన ఆలోచన. తనకు పండుగ బట్టలకోసం ఇంట్లో వారిచ్చిన 50 రూపాయలను దగ్గరుంచుకుని బనగానపల్లెలో బట్టలకోసం తిరుగుతుండగా తాను చూసిన ఘటన ఆయన జీవితానికి టర్నింగ్ పాయింటయింది. లెక్కలు చూసే అధికారుల దెబ్బకు భయపడి బట్టల కొట్టును మూసుకున్న దృశ్యం ఆలోచనలో మెుంచింది. ఎలాగైనా సిఎ చేయాలని బనగానపల్లె ఘటనతో నిర్ణయించుకున్నాడు. పట్టుదలతో క్లాస్‌మేట్ రమేష్‌తో కలిసి బెంగుళూరులోని మల్లేశం అనే ఆయన వద్దకు వెళ్లాలనుకున్నారు. ఛార్జీలకు డబ్బుల్లేక వారిరువురూ బెంగుళూరుకు దొంగరైల్లో వెళ్లారు. హైదరాబాదులో నివాసముండే రాష్ట్ర ప్రఖ్యాతి గాంచిన ఆడిటర్ పాండ్యన్ పిళ్లై పేరు అక్కడ చెప్పడంతో తిరిగి అదే కష్టాలతో హైదరాబాదుకు చేరుకున్నారు. మద్రాసులో అయితే సిఎ బాగుంటుందని పిళ్లై సలహాఇచ్చారు. అప్పటివరకూ ఆయనకు పెద్దగా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాలేదు. మద్రాసుకు వెళ్లగానే సినిమా కష్టాలు మొదలయ్యాయి. ఇంటినుంచి పైసా పంపించే పరిస్థితి లేదు. పెదనాన్న శివరామిరెడ్డి మంచి ఆర్థిక పరిస్థితిలో ఉన్నా ఏమాత్రమూ సాయమందించలేదు. ఏడాదిన్నరపాటు ఆర్టికల్స్ చేయగా ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. ఒక ఫ్యాక్టరీలో 250 రూపాయల ఉద్యోగం చేశారు. కొంత సమయంలో ఆటో నడిపారు. అయినా పరిస్థితులు అనుకూలించక తిరుగుముఖం పట్టారు. చివరకు పట్టువదలని విక్రమార్కుడిలా కర్నూలులోని కస్తూరి సుబ్రమణ్యం అండ్ కంపెనీలో మూడున్నర సంవత్సరాలు ఆర్టికల్స్ చేశారు.

పదేళ్లలోనే ...

1980లో మొదట నంద్యాలలో చార్టెడ్‌అకౌంటెంట్‌గా వృత్తిని మొదలుపెట్టి ఆర్థిక స్థిరత్వాన్ని సంపాదించారు. 10 సంవత్సరాల కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా క్లయింట్లను సంపాదించారు. తాను ఐదువేలు సంపాదించే సమయంలో పెద్దకుమార్తె చదువుకోసం ఊటీలోని పాఠశాలకు వెళ్లారు. అక్కడ 25వేలు అడిగారు. అలాంటిది నంద్యాలలో ఎందుకు స్థాపించకూడదనే పట్టుదల, 1986లో నంద్యాల పబ్లిక్‌స్కూల్‌ను స్థాపించడానికి కారణమయ్యింది. మొట్టమొదట తమ కుమార్తెతో సహా ఏడు మంది విద్యార్థులతో ప్రారంభమైన సెంట్రల్ సిలబస్ కలిగిన ఆ స్కూల్లో ప్రస్తుతం 700 మంది విద్యార్థులున్నారు. 1995 అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా ప్రధాని పివి నరసింహ్మారావు నంద్యాలకు వచ్చిన సమయంలో ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలను ఆయన చేత ప్రారంభింప చేశారు. రాష్ట్రంలో రెండు కళాశాలలు అంతర్జాతీయ గుర్తింపు పొందాయి. ప్రపంచబ్యాంకు నిధులకు అర్హత సంపాదించాయి. వాటిలో అందులో నంద్యాలలోని రాజీవ్‌గాంధీ మెమోరియల్ (ఆర్‌జిఎం) ఇంజనీరింగ్ కళాశాల ఒకటి. ఈ విధంగా ఆయన అంతర్జాతీయ గుర్తింపు పొంది ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి చేత పురస్కారాన్ని అందుకున్నారు.

తన చిన్నతనంలో చదువుకోసం అనుభవించిన అష్టకష్టాలను తమ పిల్లలుగానీ, తమ ప్రాంతీయులు గానీ అనుభవించకూడదని భావించి ప్రైమరీ స్కూలునుంచీ ఇంజనీరింగ్, మెడిసిన్ చదువులను కూడా నంద్యాలకు తీసుకువచ్చాడు. అన్ని వర్గాల విద్యార్థులనూ అర్థం చేసుకుంటూ కన్నతండ్రిలా వారికి ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్నాడు.

కటిక దరిద్రంలో కన్న తల్లిదండ్రులను ...

తమ కుటుంబం కటిక దరిద్రంలో ఉన్న సమయంలో తండ్రికి వైద్యం చేయించక పోగొట్టుకున్న వైనం తనను మనోవ్యథకు గురిచేసింది. తల్లి అక్కమ్మ తన వద్దనే ఉండి అనారోగ్యంతో సొంతూరికెళ్లి మృతిచెందిన వైనం శాంతిరామున్ని కలచివేసింది. ఆ పరిస్థితి మరెవరికీరాకూడదని తలంచారు. పేదలకు ఆసుపత్రిద్వారా కాకుండా మరే విధంగానూ సేవలందించలేమని భావించి 2003లో సాధించుకున్నారు. దానిద్వారా రాయలసీమ జిల్లాలయిన కర్నూలు, కడప, అనంతపురం, తెలంగాణాలోని మహబూబ్‌నగర్ పేదలకు వైద్యసేవలందుతున్నాయి.

ఇంత అభివృద్ధి వెనుక...

ఆ వ్యక్తి అనతి కాలంలోనే ఇంత అభివృద్ధి చెందడం వెనక రహస్యమేమో తెలుసుకోవాలనుంది కదూ. కుటుంబంలోని ఇద్దరు కుమారులూ, శ్రీమతి శ్యామలా దేవీ, తానూ సమన్వయంతో రూపొందించే ప్రణాళికను, అందరం తీసుకున్న బాధ్యతలనూ సక్రమంగా అమలు చేయడమే తమ అభివృద్ధి వెనుకటి రహస్యమని శాంతిరాముడు చెబుతారు. హోంవర్క్, టీంవర్క్ మంచి ఫలితాలనిస్తుందని గట్టిగా

*



అభివృద్ధి - ఆందోళన

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

శాస్త్ర-సాంకేతికాభివృద్ధి ఆధునిక మానవునిజీవితాన్ని ఎంతగా సుఖవంతం చేస్తోందో అంతగా భయాందోళనల్లోకి నెడుతోంది.

భయం, ఆందోళన మనిషిలో సహజమైన శరీరధర్మం. అది ఒక రక్షణాత్మక ప్రక్రియ. మనకు ఏదైనా ఒక ప్రమాదం ఎదురైనప్పుడు శరీరంలోని ఎండోక్రైన్ వ్యవస్థ గ్లూకోకార్టికాయిడ్స్ అనే హార్మోన్లు విడుదలచేస్తుంది. ఈ హార్మోన్లు, ఇతర నాడీ సంకేతాలు కలిసి మన శరీరంలోని రక్షణ వ్యవస్థను తక్షణం మేల్కొల్పి, అప్పటికప్పుడు మనిషి జీవనానికి అవసరం లేని ఇతర వ్యవస్థలను మూసివేస్తుంది. ఫలితంగా మనిషి అసంకల్పితంగా ప్రమాదం నుండి రక్షించుకుంటాడు. ఉదాహరణకు, వేగంగా వెళుతున్న మనిషికి అకస్మాత్తుగా పాము కనబడితే వెంటనే అతను పాముమీదనుండి దూరంగా దూకేయడమో, లేకుంటే అంతే వేగంగా వేనక్కు తిరిగి పరుగెత్తడమో చేస్తాడు. ఆ క్షణంలో మనిషిలో ఏర్పడిన భయం అతన్ని తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తుంది. ఒత్తిడి శరీరంలో అప్పటికప్పుడు తీవ్రమైన రసాయన చర్యలకు కారణమవుతుంది. ఒత్తిడి తగ్గిపోగానే శరీరం తిరిగి మామూలు స్థితికి వచ్చేస్తుంది. అయితే మనిషికి ఒత్తిడి తగ్గకుండా అలాగే ఉండిపోతే........ అంటే మనిషి నిత్యం ఒత్తిడిలోనే జీవిస్తుంటే.......?

జంతువులమీద, మనుషులమీద పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు తేల్చిందేమిటంటే నిత్యం ఒత్తిడిలో నివసించే వారిలో రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది, గుండెజబ్బులు, అల్సర్లు, ఉదరకోశ వ్యాధులు, మతిమరుపు, అలసట, మధుమేహం, డిప్రెషన్, త్వరగా వృద్ధాప్యం రావడం, చివరికి అకాల మరణాలూ సంభవిస్తాయి.

> **ఆధునిక సాంకేతికాభివృద్ధి సృష్టించిన వేగం వల్ల వచ్చిన ప్రమాదాలు. సాంకేతిక శాస్త్రం తెచ్చిన ఈ భయాం దోళనలకు చికిత్స సాంకేతిక శాస్త్రంలో లేదు, సామాజిక శాస్త్రంలో ఉంది.**

ఒత్తిడి వల్ల ఇంత ప్రమాదం ఉన్నప్పటికీ ఒక సంతోషకరమైన విషయం ఏమిటంటే మన శరీరానికి ఒత్తిళ్లకు సర్దుకుపోయే లక్షణం కూడా ఉంది. దీన్నే 'అల్లోస్టాసిస్' అంటారు. గ్రీకులో అల్లో అంటే రకరకాల అని, స్టాసిస్ అంటే స్థిమితం అని. అంటే నిరంతరం కొత్తకొత్త ఒత్తిళ్లు వస్తున్న స్థితికి మన శరీరం సర్దుకుపోతుందన్నమాట. అయితే ఈ సర్దుకుపోవడానికి ఒక పరిమితి ఉంటుంది. కొన్ని సార్లు పూర్తిగా సర్దుకుపోలేదు కూడా. ఇంకో మాటలో చెప్పాలంటే నిరంతర ఒత్తిళ్లకు శరీరం సర్దుకుపోతుండడం కూడా శరీరం మీద ఒత్తిడి తెస్తుంది. దీన్నే 'అల్లోస్టాటిక్ లోడ్' అంటున్నారు. ఆర్థికాభివృద్ధి తెస్తున్న కొత్తకొత్త మార్పులు, సాంకేతికాభివృద్ధి జీవితంలో సృష్టిస్తున్న వేగం, సామాజిక, రాజకీయరంగాల్లో ఎదురవుతున్న సమస్యలు...వీటి వల్ల వస్తున్న కొత్తకొత్త ఒత్తిళ్లు మనిషిని 'అల్లోస్టాటిక్ లోడ్' అనే ప్రమాదరకరమైన పరిస్థితిలో ఉంచుతోంది.

అందువల్లనే వందేళ్లకు ముందునాటితో పోల్చితే మనిషి ఈ రోజు సౌభాగ్యవంతంగా ఉన్నాడా లేదా అంటే ఉన్నాడని టక్కున చెప్పొచ్చుగాని వందేళ్లనాటితో పోలిస్తే నేడు మనిషి సుఖంగా ఉన్నాడా లేదా అంటే వెంటనే సమాధానం చెప్పడం కష్టమైపోతోంది. కారణమేమంటే ఆధునిక మానవుడు ఈరోజు ఎన్నడూ లేనన్ని భయాలు, ఆందోళనల మధ్య జీవిస్తున్నాడు. ఈ భయాందోళనలకు సరైన కారణాలు ఉండవచ్చు, ఉండకపోవచ్చు. వందేళ్ల క్రితంతో పోలిస్తే మనిషి జీవితం ఈ రోజు అన్నివిధాలా మెరుగ్గా ఉంది. జీవనప్రమాణం రెట్టింపయింది. శిశుమరణాలు, ప్రసూతి మరణాలు తగ్గాయి. ఆహారోత్పత్తి పెరిగింది, తలసరి వినిమయం పెరిగింది. ఆధునిక వాహనాల వల్ల మనిషి ప్రయాణ వేగం ఊహించనంతగా పెరిగింది. వ్యవసాయ, అణు, అంతరిక్ష, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, జన్యు శాస్త్రాల్లో అభివృద్ధి మానవజీవితంలో సమూలమైన మార్పులు తెచ్చింది. జనాభా 165 కోట్లనుండి వందేళ్లలో 700 కోట్లకు పెరిగినప్పటికీ అందరికీ అన్నీ అందించగలిగే స్థాయికి మానవుని ఉత్పాదకత పెరిగింది.

కాని ఈ అభివృద్ధి మనిషికి అనేక భయాలు ఆందోళనలు కూడా తీసుకొచ్చింది. వీటిలో కొన్ని సాంకేతికాభివృద్ధి తెచ్చిన భయాలు. ఉదాహరణకు, కృత్రిమ ఎరువులు, పురుగుమందులు, అణుధార్మికత, జన్యుమార్పిడి పంటలు, జల, వాయు, వాహన కాలుష్యాలు, పారిశ్రామిక వ్యర్థాలు, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వల్ల వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇప్పుడిప్పుడే మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల వల్ల ఆరోగ్యానికి వస్తున్న ప్రమాదాలు వంటివి.

కొన్ని ఆధునిక సాంకేతికాభివృద్ధి సృష్టించిన వేగం వల్ల వచ్చిన ప్రమాదాలు. వందేళ్ల క్రితంతో పోలిస్తే ఈ రోజు వేగం విపరీతంగా పెరిగింది. ప్రయాణంలో వేగం పెరిగింది, పనిలో వేగం పెరిగింది. సగటు పనిగంటలు పెరిగాయి, పని వేగం అంతకన్నా పెరిగింది. దేశం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుంటే మనిషి అంతవేగంగా పనిచేయాల్సి వస్తోంది. ఓవర్ వర్క్ విపరీతమైన ఒత్తిడి తెస్తోంది. జపాన్ ఓవర్ వర్క్‌కు ప్రసిద్ధి. కాని అక్కడ ఓవర్ వర్క్‌తో చచ్చిపోతున్న వారి సంఖ్య ఏటేటా పెరిగిపోతోంది.

మరికొన్ని, ఆధునిక సమాజంలో వస్తున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పుల వల్ల వచ్చే ప్రమాదాలు. ఆర్థిక రంగంలో పోటీతత్వం పేద-ధనికుడు, పెట్టుబడిదారు-కార్మికుడు అనిలేకుండా ప్రజలందరినీ భయాల్లోకి నెడుతోంది. ఆర్థిక అసమానతల వల్ల దేశాల మధ్య, దేశాల్లో వివిధ వర్గాల మధ్య ఘర్షణలు, అశాంతి భయాందోళనలను ఎగదోస్తోంది. గతంలోకన్నా అభివృద్ధి చెందిన మీడియా- సమాచా రంతోబాటు భయాందో ళనలు వ్యాపింపజేసే వాహ కాలు గానూ పనిచేస్తు న్నాయి. ఉదాహ రణకు, 2001 సెప్టెంబర్ 11న న్యూయార్క్‌లోని వరల్డ్‌ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాద దాడి తరువాత అమెరికా ప్రజల్లో ప్రతివిషయానికీ భయపడ్డం పెరిగింది. ప్రజలు విమా నాలు వదిలి కార్లలో ప్రయాణాలు సాగించడం పెంచారు. లాస్ విగాస్‌లో సర్వేచేస్తే దాడులకు ముందుతో పోలిస్తే దాడుల తరువాత విమాన ప్రయాణీకుల సంఖ్య 6.5 శాతం తగ్గి మోటారు వాహనాల్లో ప్రయాణించే వారి సంఖ్య 7.3 శాతం పెరిగిందట.

ఇవన్నీ నిజమైన భయాలా కాదా అంటే... భయం ఎప్పుడూ తక్షణ వాస్తవికత కాదు. రేపటి ప్రమాదం గురించి ఈరోజు పడే ఆందోళనే భయం. ప్రమాదం నిజంగా రావచ్చు, రాకపోవచ్చు. ప్రమాదం వల్ల ప్రజల ఆరోగ్యానికి కలిగే హానితో పోలిస్తే ఆ ప్రమాదం గురించిన భయంతో ఆరోగ్యా నికొచ్చే హాని తక్కువేం కాదంటున్నారు శాస్త్ర నిపుణులు. ఆ భయాలకు హేతువు ఉండవచ్చు, ఉండకపోవచ్చు. అందువల్ల ఇప్పుడు వైద్యశాస్త్రంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌కు ప్రాధాన్యత పెరుగుతోంది.

పెరుగుతున్న అవసర, అనవసర భయాం దోళనల వల్ల ఆరోగ్యానికి కలుగుతున్న హానినుండి విముక్తి మార్గమేమన్నా ఉందా! వ్యాధుల చికిత్సకు టాక్సికాలజీ, ఎపిడిమియాలజీ, ఇమ్యూనాలజీ, న్యూరాలజీ లాంటి అనేక వైద్యశాస్త్రవిభాగాలున్నాయి. మానసిక శాస్త్ర చికిత్సలు కూడా ఉన్నాయి. చికిత్సలు సరే నివారణ ఉందా అన్నదే సమస్య. నివారణ ఉంది. అయితే సాంకేతిక శాస్త్రం తెచ్చిన ఈ భయాం దోళనలకు చికిత్స సాంకేతిక శాస్త్రంలో లేదు, సామాజిక శాస్త్రంలో ఉంది. వందేళ్ల నాడున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో మనిషి చాలా కొద్ది గంటలు పనిచేసి తనకు కావలసిన వస్తువులు ఉత్పత్తిచేసుకునేవాడు. మిగిలిన సమయం విశ్రాంతి తీసుకునేవాడు. ఇన్ని భయాలు, ఆందోళనలు అతనిలో లేవు. కాని నేడు - సాంకేతికాభివృద్ధి ఇంతగాపెరిగిన ఈనాడు - మనిషికి టెక్నాలజీ విశ్రాం తిని పెంచాల్సిం దిపోయి పనిని పెంచుతోం దెందుకు? పనిగంటలు తగ్గించాల్సిం దిపోయి, పెంచుతోందెం దుకు? భద్రత పెంచాల్సింది పోయి అభద్రత, ఆందోళన, భయం పెంచుతోం దెందుకు? ఈ ప్రశ్నలకు సమాధానం సాంకేతికవిజ్ఞానం చెప్పదు. సామాజిక శాస్త్రమే చెబుతుంది.

కొత్త పుస్తకం

ఈ మధ్యకాలంలో అన్ని దేశాల్లోనూ అన్ని వాదాలకీ సమాంతరంగా వస్తున్న వాదం "పర్యావరణవాదం". ఒకప్పుడు ఈ వాదం ఉనికే లేదు. నేడు అవసరంగా మారుతోంది. దీని వెనుక సామ్రాజ్యవాదుల, మార్కెట్టు శక్తుల స్వార్థం అదృశ్యహస్తంగా ఉంది. అనేక దేశాల్లో కాలుష్యపు కోరల్లో చిక్కుకున్న, చిక్కుకుంటున్న మానవ జాతిని పరిరక్షించాల్సిన బాధ్యత నుండి ఆయా ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రజాస్వామికవాదుల్ని కూడగట్టాల్సిన ఆవశ్యకత, అనివార్యత కన్పిస్తుంది.

ఏ దేశంలోనైనా 'అడవి' అదృశ్యమైతే ముందుగా నష్టపోయేది గిరిజనులే. వారి జీవనోపాధిని కొల్లగొట్టే ఏ చర్యైనా అనాగరికమే. నాగరికత, ఆధునికత పేర్లతో గిరిజన సంస్కృతిని సామ్రాజ్యవాదులు, ప్రపంచ మార్కెట్టు ఏ విధంగా నాశనం చేస్తున్నాయో అర్చనాప్రసాద్

పర్యావరణవాదం



"పర్యావరణవాదం"
రచయిత : అర్చనాప్రసాద్
ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్
అన్ని బ్రాంచిలలో, 1-1-187/1/2,
చిక్కడపల్లి, హైదరాబాద్ 20.

"పర్యావరణవాదం" దగ్గరగా పరిశీలించింది. గిరిజనుల బతుకులో చీకటిని నింపుతున్న సంస్కరణలపట్ల, ఆధునికత ముసుగుతొడుక్కున్న అభివృద్ధిపట్ల స్వచ్ఛందసంస్థల, వామపక్షాల వైఖరిని రచయిత సుస్పష్టంగా వివరించారు.

తమ లక్ష్యాలను సాధించే దిశగా స్వచ్ఛంద సంస్థలు, వామపక్షాలు చేపడుతున్న ఉమ్మడి కార్యక్రమాల, ఉమ్మడి నిరసన కార్యక్రమాల ఆవశ్యకతను ఈ పుస్తకంలో ఉదాహరణలతో వివరించారు. ఈ తీరు పాఠకులనాలోచింపజేస్తుంది. 'ఎన్విరాన్‌మెంటలిజం అండ్ లెఫ్ట్' పేరుతో అర్చనాప్రసాద్ రాసిన ఈ పుస్తకం ఈమధ్యనే "పర్యావరణం-వామపక్షాలు" పేరుతో తెలుగులోకి సఫ్దర్‌అహ్మద్ అనువదించారు. ఇది ఎలాంటి పడికట్టు పదాలు లేకుండా అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంది.

కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలున్నా ఉమ్మడి సామ్యాల్ని వివరించి ప్రజల్ని సమీకరించే ఇట్లాంటి విశ్లేషణాత్మక, శాస్త్రీయమైన పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్ హౌస్ అందించడం అభినందనీయం.

- సైదులు ఐనాల.

శాస్త్రవేత్తల పరిచయాలు

శాస్త్రవేత్తల జీవితచరిత్రల మీద తెలుగులో ఇప్పటికే బోలెడు పుస్తకాలొచ్చాయి. తరగతి పుస్తకాలలోనూ ఉపవాచకాలలోనూ జీవితచరిత్రలు చోటుచేసుకున్నాయి. కానీ ఈసారి పిల్లలను ఉద్దేశించి సులభశైలిలో క్లుప్తంగా శాస్త్రవేత్తలను పరిచయం చేయడమే ఈ సైన్స్ పాయింట్ యొక్క ఉద్దేశం. యూరోపియన్ శాస్త్రవేత్తలతో పాటు ఏపిజె కలాం, ఎల్లాప్రగడ సుబ్బారావు లాంటి భారతీయులు కూడా వున్నారు. వారితోపాటు సి.వి. రామన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, జగదీశ్‌చంద్రబోస్ నాయుడమ్మ లాంటి శాస్త్రవేత్తలను కూడా తీసుకుంటే బాగుండేది. ఈ పుస్తకంలో ఇచ్చిన ఇరవైమంది శాస్త్రవేత్తలలో సిగ్మండ్ ఫ్రాయిడ్ లాంటి మానసిక శాస్త్ర పరిశోధకుడు కూడా చోటుచేసుకోవడం ఆశ్చర్యకరం. చాలా క్లుప్తంగా వున్న ఈ వ్యాసాలు పిల్లలలో ఆసక్తిని రేకెత్తించడేకాకుండా, భవిష్యత్తులో వారి గురించి వివరంగా తెలుసుకోవడానికి తోడ్పడుతాయి.

-కె.పి. అశోక్‌కుమార్

"సైన్స్ పాయింట్"
(శాస్త్రవేత్తల పరిచయాలు)
కందేపి రాణి ప్రసాద్
స్వాప్నిక్ పబ్లికేషన్స్,
సిరిసిల్ల, వెల: 25రూ.
పేజీలు: 44
అన్ని ముఖ్య పుస్తక కేంద్రాలలో
దొరుకుతుంది.

స్వీకారం

నాటకం - అనుశీలన

ప్రొ॥ వెలమల సిమ్మన్న
ప్రచురణ: దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం
వెల: 50/- రూ॥
పేజీలు : 42
ప్రతులకు: ప్రజాశక్తి, విశాలాంధ్ర, నవోదయ అన్ని బ్రాంచిల్లో



సంగమేశ్వర సంస్తుతి

సంకలన ప్రచురణ :
శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య
వెల: 25/- రూ॥
పేజీలు : 56
ప్రతులకు : ఆకొండి మధుసూదన్
6-1-35/2, ఆకొండి వీది, పిఠాపురం - 533 450
తూ.గో. జిల్లా

పునాదిరాళ్ళు

రచయిత: మహేశ్వరపు నరేందర్ రెడ్డి
వెల: 40/- రూ॥
పేజీలు : 64
ప్రచురణ: శ్రీ లేఖ సాహితి
ప్రతులకు: 14-5/2, ఎం.ఆర్.ఓ ఆఫీసు ఎదురుగా
హసనపర్తి, వరంగల్-506 371.



హ్యాపీ బర్త్‌డే

17.7.2005 నుంచి 23.7.2005 వరకు

జె. మౌనిక(చిన్నా)
4సం॥, 22.7.2001
కృష్ణవేణి-శ్రీనివాస్
ధర్మన్నగూడ-రంగారెడ్డి

ఎం. అనిల్(నాని)
4సం॥, జులై-2001
అనురాధ-శ్రీనివాసరావు
నంబూరు-గుంటూరు

దీపక్ రాజ
1సం॥, జులై-2004
అరుణ-రామకృష్ణ
అరవపల్లె-కడప

ఎం.ఎస్. ఏంజిల్‌ప్రియ
2సం॥, 18.7.2003
సుధారాణి-అరుణ్
విస్సన్నపేట-కృష్ణా

కె. లోకేశ్వరరావు
జ్యోతి-ముత్యాలయ్య
తుమ్మికపల్లి-
విజయనగరం

దిలీప్ కుమార్‌రెడ్డి
4సం॥, జులై-2001
రాణి-రాంరెడ్డి

ఎ. శ్రావణి
2సం॥, జులై-2003
లక్ష్మి-నర్సిములు
షాబాద్-రంగారెడ్డి

పి.సుష్మ(నాగలక్ష్మి)
4సం॥, జులై-2001
స్రవంతి-సైదయ్య
ఖమ్మం

డి. కమల్‌సాయి
1సం॥, జులై-2004
స్వరూప-బంగారు
కల్హకల్-మెదక్

ఎ. సింధు
1సం7॥,జులై-2004
కవిత-రమేష్
నందిగామ-మ॥నగర్

పి. అమృత వర్షిణి
7సం॥, జులై-1998
నాగలక్ష్మి-కిషోర్
రేపల్లె-గుంటూరు

హజార బేగం
1సం॥, జులై-2004
జరాసగమ్-హజముద్దిన్
జహీరాబాద్-మెదక్

గమనిక: పదేళ్ల వరకు వయస్సు గల చిన్నారులందరికీ ఈ 'హ్యాపీ బర్త్‌డే' శీర్షిక కింద ఉచితంగా శుభాకాంక్షలు తెలియచేస్తాం. దీనికి మీరు చేయవలసిందల్లా మీ చిన్నారి పుట్టిన తేదీకి 20 రోజులు ముందుగా ఓ కలర్ ఫొటో జత చేసి మీ చిన్నారి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, చిరునామా వంటి వివరాలు పంపడమే. e mail: ద్వారా కూడా ఫొటోలు పంపవచ్చు. ప్రజాశక్తి శుభాకాంక్షలతో మీ చిన్నారి పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోండి.

పంపవలసిన చిరునామా:
హ్యాపీ బర్త్‌డే, స్నేహ, ప్రజాశక్తి ఆదివారం అనుబంధం,
1-1-298/4, స్ట్రీట్ నెం.1,
అశోక్ నగర్, హైదరాబాద్-20
e mail: happybirthday_prajasakti@yahoo.com

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.

మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : కొమ్మాలపాటి చరిత
వయసు : 10 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు : టీవీ చూడడం, బొమ్మలేయడం, చిన్నారి, బాలనేస్తాలు చూడడం
స్కూలు : సెయింట్ పాయిస్ టెన్త్ గరల్స్ హైస్కూల్
చిరునామా : కొమ్మాలపాటి చరిత, డాటరాఫ్ కె.లక్ష్మయ్య, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాద్.

పేరు : బోర ప్రసన్నకుమార్
వయసు : 12 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు : టీవీ చూడడం, ప్రజాశక్తి పేపర్ చదవడం, ఆటలు ఆడడం
స్కూలు : మండల పరిషత్ ఉన్నత పాఠశాల, మధురూరు
చిరునామా : బోర ప్రసన్నకుమార్, బోరవానిపాలెం (గ్రా), పరదేశిపాలెం (పోస్టు), భీమిలి, విశాఖపట్నం-531163.

పేరు : పానుగంటి వినయ్‌కుమార్
వయసు : 8సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, టీవీ చూడడం, ప్రజాశక్తి చదవడం, అల్లరిచేయడం
స్కూలు : ఎన్‌పి సుబ్బారెడ్డి సెంట్రల్ స్కూల్
లక్ష్యం : ఇంజనీర్ కావడం
చిరునామా : పి.వినయ్‌కుమార్, సన్నాఫ్ హరికృష్ణ, చెన్నారెడ్డి కాంపౌండ్, షాషాబ్ గుట్ట, మహబూబ్‌నగర్-509001.

పేరు : మల్లెపు బాలకృష్ణ
వయసు : 16 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : క్రికెట్, వాలీబాల్ ఆడడం, ప్రజాశక్తి చదవడం, అందరితో ఫ్రెండ్లీగా వుండడం
లక్ష్యం : ఆర్మీలో చేరడం
చిరునామా : మల్లెపు బాలకృష్ణ, సన్నాఫ్ నరసింహ, వెంగళాయపల్లి (గ్రా), పానగల్లు (పోస్టు-మం), మహబూబ్‌నగర్-509120.

పేరు : మేగావత్ రాజేందర్
వయసు : 13సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు : పుస్తకాలు చదవడం, క్రికెట్ ఆడడం, టీవీ చూడడం
స్కూలు : ప్రగతి ఉన్నత పాఠశాల, కడ్తాల్
చిరునామా : మేగావత్ రాజేందర్, సన్నాఫ్ సత్య, గోవిందాయపల్లి తండా, కర్కల్ పహాడ్ (పోస్టు), ఆమనగల్ (మం), కల్వకుర్తి (తాలుకా), మహబూబ్‌నగర్.

పేరు : పొట్ల కార్తీక్
వయసు : 12 సం॥
చదువు : 6వ తరగతి
స్కూలు : నలంద హైస్కూల్
చిరునామా : పొట్ల కార్తీక్, సన్నాఫ్ శ్రీహరి, నార్సురాజుపాలెం (గ్రా), కొడవలూరు (మం), నెల్లూరు-524316.

పేరు : యేసుపోగు మిషాక్‌బాబు
వయసు : 10 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు : క్రికెట్ ఆడడం, డ్రాయింగ్ వేయడం, అల్లరిచేయడం
చిరునామా : యేసుపోగు మిషాక్‌బాబు, సన్నాఫ్ రూబెన్ (ఆర్టిస్ట్), కొండపి, ప్రకాశం-523270.

పేరు : వంగవీటి ఉపేందర్
వయసు : 15 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు : ప్రజాశక్తి పేపరు, మంచి కథల పుస్తకాలు చదవడం, చస్, క్యారమ్స్ ఆడడం
లక్ష్యం : సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడం.
చిరునామా : వంగవీటి ఉపేందర్, సన్నాఫ్ నరసింహారావు, ఎన్ఎస్‌పి కాలనీ, నేలకొండపల్లి, ఖమ్మం-507160.